


శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 15 నవంబర్ 2022




# పూర్తి పరిజ్ఞానం లేని వైసీపీ మంత్రులకు అందించినట్లే అందరికీ 'స్క్రిప్ట్' అందిస్తారా..?




★శ్రీ పవన్ కళ్యాణ్ ఏది మాట్లాడినా ఒకటికి పదిసార్లు ఆలోచించి వివేకంతో మాట్లాడతారు

★ పరిపాలన గాలికొదిలేసి శ్రీ పవన్ కళ్యాణ్ ఎవరితో, ఏం మాట్లాడారోనని మంత్రులు ఎందుకు
ఆవేదన చెందుతున్నారు..?

★ జనసేన ప్రభుత్వంలో అన్ని లెక్కలూ బయటికి తీస్తాం

పూర్తి పరిజ్ఞానం కూడా లేని కొందరు వైసీపీ మంత్రులకు పార్టీ మారినప్పుడల్లా ఆయా పార్టీలు స్క్రిప్ట్ అందించినట్లే అందరికీ 'స్క్రిప్ట్' అందిస్తారు అనే భ్రమలో ఉండి మాట్లాడుతున్నట్టు ఉన్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు ఒక ప్రకటనలో చురకలు అంటించారు. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏది మాట్లాడినా ఒకటికి పదిసార్లు ఆలోచించి వివేకంతో మాట్లాడతారు. జనసేనలో ఎవరికీ 'స్క్రిప్ట్'లు అందించాల్సిన అవసరం లేదు. పార్టీలో గ్రామీణ స్థాయిలో ఉన్న అతి సామాన్య జన సైనికులు, వీర మహిళలు కూడా తమకున్న సామాజిక అవగాహనతో స్వంత పరిజ్ఞానంతో మాట్లాడతారు. అయినా పరిపాలన గాలికొదిలేసి పవన్ కళ్యాణ్ గారు ఎవరితో, ఏం మాట్లాడారోనని మంత్రులు ఎందుకు ఆవేదన చెందుతున్నారో వారికే తెలియాలి. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు పవన్ కళ్యాణ్ గారిపై ఉన్న గౌరవంతో ఆయనను ఆహ్వానించి మర్యాదపూర్వకంగా మాట్లాడిన మాటలు కూడా విడమరచి చెప్పాలని వైసీపీ మంత్రులు అడగడం వెనుక భయమో, అభద్రతా భావమో కూడా వారికే అర్థం కావాలి.

★ 'జే-గ్యాంగ్' అవినీతి లెక్కలు ఇవిగో..

అధికారం చేజిక్కించుకున్న దగ్గర నుంచి జగనన్న "జే-గ్యాంగ్" చేసిన అవినీతి లెక్కల వివరాలు అన్నీ జనసేన ప్రభుత్వం స్థాపించిన తరువాత బయటికి తీస్తాం. ప్రస్తుతానికి జగనన్న కాలనీల పేరుతో "జే-గ్యాంగ్" దోచుకున్న దోపిడీ మొత్తం రూ.15,191 కోట్లు వివరాలు ప్రజల ముందు ఉంచుతున్నాం.

★ఇళ్లస్థలాల కొనుగోలులో గోల్ మాల్ చేసి రూ.4 వేల కోట్లు దోచుకున్నారు.

★జగనన్న కాలనీల లెవలింగ్, చదును పేరుతో రూ.2,631 కోట్లు దోచుకున్నారు.

★జగనన్న కాలనీల్లో ఇసుక సరఫరా పేరుతో రూ. 3,100 కోట్లు దోచుకున్నారు.

★జగనన్న కాలనీల్లో సిమెంటు పేరుతో రూ.2,100 కోట్లు దోచుకున్నారు.

★జగనన్న కాలనీల్లో ఇనుము పేరుతో రూ.1860 కోట్లు దోచుకున్నారు.

★జగనన్న కాలనీల పక్కన వై.సీ.పీ. నేతలు రియల్ ఎస్టేట్ పేరుతో రూ.1500 కోట్లు దోచుకున్నారు.

★జగనన్న కాలనీల పేరుతో జనావాసాలకు 10 కిలో మీటర్ల పరిధిలో ఎటువంటి మౌలిక సదుపాయాలు లేని కొండలు, గుట్టలు, లోతట్టు భూములను నాలుగైదు రెట్లు అధికంగా ధర చెల్లించి బినామీ పేర్లతో కొనుగోలు చేయడం ద్వారా రూ.4వేల కోట్ల రూపాయలకు పైగా అవినీతికి పాల్పడ్డారు.

★ఇళ్ల స్థలాల లెవలింగ్, చదును చేయడానికి సంబంధించి 5-7-2020 న రూ. 2,631.70 కోట్లు నరేగా నిధులను మంజూరు చేయగా, ఈ నిధుల్లో భారీఎత్తున అవినీతి చోటుచేసుకుంది.

★ఇళ్లస్థలాలు లెవెలింగ్ కు అవసరమైన గ్రావెల్ ను సంబంధిత లే అవుట్ కు 5 కిలోమీటర్ల లోపు నుంచి తరలించాలన్న నిబంధనను కాంట్రాక్టర్ల కోసం సవరించి భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారు.

★నిబంధనలకు విరుద్ధంగా జెసిబిలు, ట్రాక్టర్లతో లెవలింగ్ పనులు నిర్వహించారు. మైనింగ్ శాఖ అనుమతులకు బదులు ఎమ్మార్వోల ద్వారా అనుమతి పొంది జెసిబిలు, ట్రాక్టర్లతో గ్రావెల్ ను తరలించి భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారు.


★జగనన్న కాలనీలో తొలివిడత నిర్మించే ఇళ్లకు అవసరమైన 3.10 లక్షల టన్నుల ఇసుకను ఉచితంగా ఇవ్వాల్సి ఉండగా, ఎక్కడా ఉచితంగా సరఫరా చేయడం లేదు. ఈ కారణంగా టన్ను ఇసుక రూ. 675/- పెట్టి కొనుగోలు చేయాల్సివస్తోంది. దీనివల్ల రవాణా ఖర్చులతో సహా టన్నుకు వెయ్యి రూపాయల చొప్పున రూ. 3,100 కోట్లు అదనపు భారం పడింది.

★ముఖ్యమంత్రి జగన్ భారతి సిమెంట్స్ కు లబ్ధి కలిగించడానికి మిగతా సిమెంటు కంపెనీలతో కుమ్మక్కయి సిమెంటు ధరలను అమాంతంగా పెంచేయడం వల్ల టన్నుకు రూ. 3 వేలు చొప్పున రూ. 2,100 కోట్లు అదనపు భారాన్ని లబ్ధిదారులు మోయాల్సి వస్తోంది.

★తొలివిడత గృహనిర్మాణాలకు 7.44లక్షల మెట్రిక్ టన్నుల ఇనుము అవసరం కాగా, గతంలో టన్ను ఇనుము ధర రూ. 45 వేలు ఉండగా, ప్రస్తుతం రూ. 70 వేలు వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీనివల్ల లబ్ధిదారులపై రూ.1860 కోట్ల మేర అదనపు భారం పడింది.

★మొత్తంగా జగనన్న కాలనీల నిర్మాణం పేరుతో రూ. 13,690 కోట్లు, సమీపంలో వై.సీ.పీ. నేతల రియల్ ఎస్టేట్ ద్వారా మరో 1500 కోట్లు దోచుకున్నారు.

★ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం ప్రభుత్వం ఇచ్చిన డిజైన్ లో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఖర్చవుతుండగా, ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.1.8 లక్షలు మినహా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా అదనపు సాయం అందించడం లేదు అని శ్రీ నాగబాబు వివరించారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022




## పేద ప్రజలకు ఇళ్ల స్థలాలకు కేటాయించి ప్రభుత్వ ఆస్థిని కాపాడాలని జనసేన డిమాండ్



శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా కాకినాడ, 14 సోమవారం జనసేన పార్టీ పిఏసి సభ్యులు, పంతం నానాజీ, పితాని బాలకృష్ణ ఆధ్వర్యంలో మండపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ, అమలాపురం పార్టీ ఇన్చార్జ్ శెట్టిబత్తుల రాజుబాబు తదితర పార్టీ నాయకులు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కాకినాడ జిల్లా కాజులూరు మండలం పల్లెపాలెం గ్రామానికి చెందిన సుమారు 35, ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి బ్యాంక్ లో తనక పెట్టి సుమారుగా 5, కోట్ల రూపాయలు అప్పు తెచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు 2020, అప్పటి రామచంద్రాపురం రెవెన్యూ డివిజన్ అధికారి, ల్యాండ్ ప్రాసెసింగ్ అధికారి కలిసి సర్వే చేసి తోట కబ్జా చేసిన భూమి ప్రభుత్వానికి చెందినదిగా నివేదిక అందించారు. అలాగే కాకినాడ జిల్లా కలెక్టర్ కి కూడా నివేదిక అందినట్లు రికార్డుల్లో ఉందని ఆయినా అధికారులు స్పందించలేదని ఇప్పటికైనా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కబ్జా చేసిన భూమిని అధికారులు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలకు కేటాయించి ప్రభుత్వ ఆస్థిని కాపాడాలని డిమాండ్ చేస్తూ కాకినాడ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.






## పంతం నానాజీ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు 3వ రోజు సోమవారం గ్రామ సచివాలయాల్లో సోషల్ ఆడిట్ ని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామ అధ్యక్షులు గుమ్మడి వీరబాబు ఆధ్వర్యంలో గ్రామసచివాలయంలో సోషల్ ఆడిట్ ద్వారా జగనన్న ఇళ్ల లబ్ధిదారులు వివరాలు తెలియచేయాలని కోరుతూ వినతిపత్రాన్ని ఇచ్చే కార్యక్రమంలో పాల్గొని సచివాలయం అధికారికి అందించిన జనసేన పార్టీ పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పితాని ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాలలో సోషల్ ఆడిట్

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తలపెట్టిన జగనన్న మోసం జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు అనే కార్యక్రమం సోమవారం మూడో రోజు సందర్భంగా గ్రామ సచివాలయాలలో సోషల్ ఆడిట్ జనసేన పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ పితాని బాలకృష్ణ ఆధ్వర్యంలో కాట్రేనికోన మండలంలో చెయ్యేరు, లక్ష్మీవాడ, కాట్రేనికోన, గెద్దనాపల్లి, ఉప్పూడి, దొంతుకూరు కందికుప్ప పల్లంకూరు గ్రామ సచివాలయాలలో ఇళ్ల స్థలాలకు సంబంధించిన వివరాలు లబ్ధిదారులు వివరాలు స్థలాలు ఎంత మొత్తం ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసిందో ఆ వివరాలన్నీ గ్రామ సచివాలయాల్లో అడిగి సేకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ మోకా బాల ప్రసాద్, నూకల శ్రీరామ దుర్గ, సంసాని పాండురంగారావు, పిల్లి గోపి, బీమాల సూర్య నాయుడు, రంబాల చౌదరిబాబు, పెమ్మడి గంగాద్రి, ఓలేటి శ్రీను, పెమ్మాడి శ్రీను, పాలెపు రాజు, బల్ల కుమార్, వీర మహిళలు ఓగూరి భాగ్యశ్రీ, గిడ్డి రత్నశ్రీ, వజ్రపు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.






# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022







## పెండ్యాల దాసరయ్యను పరామర్శించిన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, బొబ్బిలంక గ్రామానికి చెందిన పెండ్యాల దాసరయ్య అనారోగ్య కారణం చేత కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారని తెలుసుకొని వారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి గౌరవప్రదంగా కలిసిన నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో నాయకులు తూముల సత్తిబాబు, దేవన దుర్గాప్రసాద్, దొడ్డి అప్పలరాజు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీక మాస వనసమారాధన మహోత్సవంలో పాల్గొన్న శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజవర్గం, మిర్తిపాడు గ్రామంలో జరిగిన కార్తీక మాస వనసమారాధన మహోత్సవంలో పాల్గొని తీర్ధప్రసాదాలు స్వీకరించి భక్తులతో మమేకమవుతూ అన్నవితరణ కార్యక్రమం నిమిత్తం ₹5000/- రూపాయల చందాను కమిటీ వారికి సమర్పించిన "నా సేన కోసం నా వంతు" కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో మిర్తిపాడు జనసేన శ్రేణులు పాల్గొన్నారు.





## పాయకరావుపేట జనసేన ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం, ఎస్ రాయవరం మండలం గోకులపాడు గ్రామంలో సోమవారం బాలల దినోత్సవం సందర్భంగా తిమ్మాపురం పంచాయతీ జనసేన పార్టీ నాయకులు అయినా సేనాపతి బాబురావు మాస్టర్ మరియు మత్తి కార్తీక్ ఆర్థిక సాయంతో గోకులపాడు గ్రామంలో గోకులపాడు జనసైనికులు ఆధ్వర్యంలో ఈరోజు అంగనవాడి పిల్లలకి కంచాలు, గ్లాసులు, టేబుల్ బిస్కెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోకులపాడు జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.







## వరుపుల తమ్మయ్యబాబు ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన

శతఘ్ని న్యూస్: ప్రత్తిపాడు నియోజకవర్గం: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జగనన్న ఇళ్ళు పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గం, శంఖవరం మండలం, మండపం గ్రామంలో పేదలకు కేటాయించిన ఇళ్లస్థలాల్ని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు సందర్శించడం జరిగింది. నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు మాట్లాడుతూ పేదవారికి కేటాయించిన ఈ జగనన్న ఇళ్ల స్థలాల వ్యవహారంలో పూర్తిగా అవినీతి, అవకతవకలు జరిగాయని, ఎక్కడో 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్నవరం గ్రామంలోని లబ్ధిదారులకు ఈ మండపం గ్రామంలో ఇళ్ల స్థలాల్ని ఇవ్వటం జరిగింది, ఎవరూ కూడా ఇక్కడ ఇళ్ళు నిర్మించుకోలేని పరిస్థితి కనిపిస్తోందని ఎక్కడైతే ఈ వైసీపీ నాయకులకు కమిషన్ లు బాగా వస్తాయో ఆ స్థలాల్ని ఎంపిక చేసుకుని లబ్ధిదారుల్ని ఇబ్బంది పెడుతున్నారని, ఇదంతా వైసీపీ నాయకులు లక్షల్లో అవినీతి చేసారని వైసీపీ అధికార పార్టీ నాయకులు ఈ ఇళ్ల స్థలాల్లో చేసిన అవినీతిని బట్టబయలు చేసే దిశగా ఈ మూడు రోజుల పాటు జగనన్న ఇళ్ల స్థలాల కేటాయింపు దోపిడీపై కార్యక్రమాలు చేపట్టి ప్రజలకి తెలియజేస్తామని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో శంఖవరం మండల వైస్ ప్రెసిడెంట్ సుంకర చక్రి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి నల్లల రామకృష్ణ, ఏలేశ్వరం మండల అధ్యక్షులు పెంటకోట మోహన్, రౌతులపూడి మండల అధ్యక్షులు పల్లా శేఖర్, మెరక చామవరం అధ్యక్షులు అర్జున్, పెద్దనాపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కరణం రాజారావు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022


## భీమవరం జనసేన ఆద్వర్యంలో జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్



శతఘ్ని న్యూస్: భీమవరం: జగనన్న ఇళ్ళు పేదోళ్ళ కన్నీళ్ళు అనే సామాజిక పరిశీలనలో భాగంగా సోమవారం సోషల్ ఆడిట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక హౌసింగ్ ఆఫీస్ కి వెళ్లి ప్రభుత్వం కట్టిస్తున్న ఇళ్ల పై సమాచారం కోరిన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజవర్గ ఇంఛార్జి కొటికలపూడి గోవిందరావు భీమవరం నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఇళ్లు ఎంతవరకు పూర్తయినాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్లకు కనీస సౌకర్యాలు రోడ్లు, వాటర్ రిజర్వాయర్,కల్పించకుండా ప్రధాన రహదారులకు 5అడుగుల దిగువన నిర్మిస్తున్నారు. ఇలా నిర్మిస్తున్న ఇళ్లు మరో ఇందిరమ్మ గృహాల మాదిరిగా డ్రైనేజ్ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందిలకు గురవుతారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, భీమవరం పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్ర శేఖర్, భీమవరం మండల అధ్యక్షుడు మోకా శ్రీనివాస్, సెక్రటరీ కత్తుల నీలేంద్ర, నాయకులు బండి రమేష్ కుమార్, ఎంపీటీసీ లు తాతపూడి రాంబాబు, ఆరేటి వాసు, మాజీ కౌన్సిలర్ మాగాపు ప్రసాద్, వానపల్లి సూరిబాబు నాయకులు పుప్పాల సుబ్బారావు, ఆకుల శ్రీను, పంతం ప్రసాద్, ఉండవల్లి శీను, పెంటపాటి మురళి , పెదబాబు, కాళీ శేఖర్, కార్తీక్, యాతం రామకృష్ణ, గణేష్, మెల్ల వెంకటేష్, వీర మహిళ ఉడిసి మీనాక్షి తదితర నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.




## నిడదవోలు జనసేన ఆద్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు నియోజకవర్గం, ఉండ్రాజవరం మండలం కె సావరం, పాలంగి, ఉండ్రాజవరం గ్రామాలలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు అనే కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీలను ఉండ్రాజవరం మండల అధ్యక్షులు వీరమల్ల బాలాజీ ఆధ్వర్యంలో జనసేన నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే నెపంతో వైసిపి నాయకులు కోట్ల రూపాయలు దండుకున్నారని, స్థలం ఇవ్వడానికి ఒక్కో గ్రామంలో ఒక్కో రేటు ఫిక్స్ చేశారని, లబ్ధిదారుల నుండి 30 వేల నుండి 1,65,000 వరకు వసూలు చేశారని అన్నారు. ఒక్క కె సావరం గ్రామంలోనే అత్యధికంగా లక్షా 65 వేల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. ఇళ్ల స్థలాల లబ్ధిదారులు మాట్లాడుతూ ఉండ్రాజవరం మండలం కె.సావరం గ్రామంలో నాకు జగనన్న కాలనీలో ఆరో నెంబర్ ఫ్లాట్ మంజూరు అయిందని ఆ స్థలానికి గాను నన్ను లక్షా 65 వేల రూపాయలు కట్టవలసిందిగా నాపై వైసీపీ నాయకులు ఒత్తిడి తెచ్చారని లక్షా 65 వేల రూపాయలు కట్టే స్తోమత నాది కాదు అని చెప్పడంతో లక్షా 65 వేల రూపాయలు కట్టిన పిదపే ఇళ్ల పట్టా తీసుకోమని, ఇళ్ల పట్టా వారి దగ్గరే ఉంచుకున్నారని అంతే కాకుండా నాతో నా భార్యతో మా గ్రామ వైసీపీ నాయకులు ఖాళీ పేపర్లు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు తీసుకున్నారని,ఇవి లక్ష 65 వేల రూపాయలకు పూచికత్ అని చెప్పారని, డబ్బులు ఇచ్చి పట్టా తీసుకు వెళ్ళమని పదేపదే ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. ఇద్దరు పిల్లలతో సెలూన్ షాప్ నడుపుకునే నేను లక్ష అరవై వేల రూపాయలు కట్టడం గగనమేనని కావున అధికారులు స్పందించి మాలాంటి పేదలకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.

## జగనన్న కాలనీలతో సాకారం కాని పేదల సొంతింటి కల

శతఘ్ని న్యూస్: బనగానపల్లి, జనసేన పార్టీ ఆధ్వర్యంలో 12, 13, 14 తేదీలలో నిర్వహిస్తున్న జగనన్న ఇల్లు – పేదలందరికీ కన్నీళ్లు అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా 14వ తేది మూడవ రోజు కోవెలకుంట్ల మండలం సంబంధించిన జగనన్న కాలనీని పరిశీలించి అక్కడ పరిస్థితులను బనగానపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు భాస్కర్ తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడా కానీ జిల్లా స్థలాలు పూర్తి పేదలకు అందిన దాఖలాలు లేవని రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది ఉందని ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తే వైసిపి నాయకులకు నచ్చడం లేదని ప్రతిపక్షాలు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రశ్నించడం జరుగుతుందని ఓట్లు వేసి రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన పార్టీ పై బాధ్యతతో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కానీ భిన్నంగా రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నాయకులు సమస్యలపై కాకుండా ప్రశ్నిస్తున్న వారిపై ఎదురుదాడికి దిగుతోందని ఏదైతే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీలు ఇచ్చారో వాటిని అమలు చేయాలని కోరడం తప్పు లాగా కనిపిస్తోందని పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయాల్సిన బాధ్యత హామీ ఇచ్చిన ప్రభుత్వానిదే అని జగనన్న కాలనీల పేట రాష్ట్ర వ్యాప్తంగా 28 లక్షల 30 వేల మందికి ఇల్లు నిర్మించి ఇస్తామని జగన్మోహన్ రెడ్డి గారి చెప్పారని అందులో భాగంగా 18,63,552 గృహాలను జూన్ నెల 2022 సంవత్సరానికి అందజేస్తామని అన్నారని గడువు దాటి ఐదు నెలలు అవుతున్న ఇప్పటికే 10% గృహాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు అందిన దాఖలాలు లేవని త్వరలోనే వాటి పూర్తిగా చేసి పేదల సొంతింటి కలను సాకారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల నాయకులు పృధ్వి అవుకు, నాయకులు అజిత్ రెడ్డి, జనార్ధన్, కిరణ్ రెడ్డి, బాషా సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ విద్యార్థి విభాగం ఆద్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు




శతఘ్ని న్యూస్: జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ లో ఆయన విగ్రహానికి భగత్ సింగ్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ విద్యార్థి విభాగం ఉమ్మడి అనంతపురం జిల్లా నాయకులు గాండ్ల జయంత్ వర్ధన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, మన దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి జరుపుకోవడం చాలా సంతోషం గా వుందన్నారు. జవహర్ లాల్ నెహ్రూ గారి మాటలు గుర్తు చేస్తూ " నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలు. వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పని చేద్దాం అని చెప్పారు.నెహ్రూ గారి సిద్ధాంతాలు, ఆశయాలు ఎప్పటికీ ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రవి చంద్ర, వంశీ కృష్ణ, తదితర విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జవహర్ లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవ కార్యక్రమం




శతఘ్నిన్యూస్:నందికొట్కూరు నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నల్లమల్ల రవికుమార్, బోరెల్లి వెంకటేష్ తదితరులు రావడం జరిగింది. నల్లమల రవికుమార్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర సమర పోరాటంలో ముఖ్య పాత్ర వహించారు. మన దేశ మొదటి ప్రధానమంత్రి గా పనిచేశారు. జవహర్ లాల్ నెహ్రూ గారు పార్లమెంటరీ ప్రభుత్వాన్ని స్థాపించారు. విదేశీ వ్యవహారాల్లో తటస్థ విధానాలకు ప్రసిద్ధి చెందారు అని తెలియజేయడం జరిగింది.








# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం







2023 నూతన
సంవత్సర క్యాలెండరులో
మీ వ్యాపార వ్యక్తిగత
ప్రకటనల కొరకు
సంప్రదించండి

**FEBRUARY**

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | | | | |

ప్రకటనల కొరకు
సంప్రదించండి
9440176789



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022





## డా.శ్రీధర్ పిల్లా ఆధ్వర్యంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: పిఠాపురం, రోజురోజుకి జనసేనకు మద్దతు పెరుగుతుంది అనడానికి నిదర్శనంగా పిఠాపురం మండలం బి కొత్తూరు గ్రామం నుంచి వైసిపి నాయకులు దుడ్డు రాంబాబు మాకు జనసేన సిద్ధాంతాలు నచ్చాయండి మా వైసీపీలో అన్యాయాలు అక్రమాలు చూడలేక ఈరోజు ఇంత చక్కని ఆహ్లాదకరమైన రోజున ఈ కార్తీక వనసమారాధన పురస్కరించుకుని 150 మంది అనుచరులతో కలిసి వైసీపీ నుంచి మన మత్స్యకార విభాగ రాష్ట్ర కార్యదర్శి మరియు పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు కంబాల దాసు సమక్షంలో డా. పిల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో జనసేనలోకి చేరడం జరిగింది. ఇది చాలా శుభ తరుణం రానున్న ఎలక్షన్ లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవుతారని ప్రజల ఆశిస్తున్నారు. అలాగే మరెన్నో జనసేన దిమ్మలు ప్రతి గ్రామాల్లో పెరగాలని, ప్రతి ఇంటికి జనసేన జెండా రెపరెపలాడలని, 2024 ఎలక్షన్ నాటికి రాష్ట్రంలో గెలిచే మొదటి సీట్ పిఠాపురం నియోజకవర్గం నుంచేనని నేను తెలియజేస్తున్నాను. అదేవిధంగా కళ్యాణ్ కానీ పిఠాపురం నుంచి పోటీ చేస్తే మునుపెన్నడు ఏ పార్టీలోని ఏ నాయకుడు సాధించలేని గొప్ప మెజారిటీతో లక్ష ఓట్ల పైన మెజారిటీతో గెలిపించి అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా కూర్చోబెడతామని డాక్టర్ శ్రీధర్ మాట్లాడడం జరిగింది. జనసేనలోనే ఉంది జనంకోసం పనిచేసే సేన జనసేన అని అందులో నేను ఒక జనసైనికున్ని నేను మన జనసైనికులతో కలిసి ప్రజలందరికీ న్యాయం చేయాలని జనాధిపతి అయిన పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కుల మతాలకు అతీతంగా పనిచేసే పార్టీ ప్రజలందరికీ న్యాయం చేయాలని మన పార్టీ సిద్ధాంతాల్లో ముఖ్యమైనది కాబట్టి మొట్టమొదటిసారిగా పిఠాపురం నియోజకవర్గంలో మూడు మండలాలను అనుసంధానము చేస్తూ కులమతాలకు అతీతంగా పక్కనే ఉన్న మాధవపురం రైల్వే గేట్ దగ్గర ప్రజలు వేచి చూస్తుంటారు ట్రైన్లు ఎప్పుడు వెళ్తాయి ఎప్పుడు వెళ్లొచ్చు అని కానీ అక్కడ జనసంద్రోహం తాకిడికి రైల్వే గేట్ సిబ్బంది మరియు జనసైనికులు ట్రైన్ల రాకపోకలకు కొంచెం సమయం తీసుకుంటూ ట్రైన్లను కొంచెం లేట్ గా పంపతూ ఉన్నారంటే అర్ధంచేసుకోవచ్చు జనసముద్రం ప్రవాహం తాకిడి ఏ విధంగా ఉన్నదో ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయం సాధించడానికి కారణమైన ప్రతీ ఒక్క జనసైనికులకు, ఆత్మీయులకు, మిత్రులు బీజేపీ నాయకులకు, నియోజకవర్గ ప్రజలకు అందరికి మరొక సారి మనస్ఫూర్తిగా మా కుటుంబం తరుపున, మా తరుపున, మన జనసేన పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాని డా.శ్రీధర్ పిల్లా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.







## హౌసింగ్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతూ రిప్రజెంటేషన్ ఇచ్చిన డాక్టర్ పిల్లా శ్రీధర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా పిఠాపురం హౌసింగ్ బోర్డు కార్యాలయం ఎదుట పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ నిరసన తెలపడం జరిగింది మరియు రిప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 28 వేల మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టి ఇచ్చామని ప్రభుత్వం చెబుతుంది అయితే ఈ ఇల్లు అన్ని ఎక్కడికి పోయాయని నేను అడుగుతున్నాను కనీసం మాకన్నా చెబితే ఆ ఇల్లులు జనసేన తరపున ప్రజలకు మేమైనా చుపిస్తామని చెబుతున్నాము నాలుగు సంవత్సరాలుగా టిడ్కో ఇల్లు ఆల్మోస్ట్ పూర్తయిపోయి చిన్న చిన్న పనుల దగ్గర ఆగిపోయినట్టుంవంటి టిట్కో గృహాలను పేద పేదవాళ్లకు అందించలేకపోయింది ఈ ప్రభుత్వం ఉన్న ఈ ఒక్క సంవత్సరం అయినా సరే యుద్ధ ప్రాతిపదికన చిన్న చిన్న పాలనా పూర్తి చేసి పేదవాడికి ఇళ్లను అందించవలసిందిగా పిఠాపురం జనసేన పార్టీ తరపు నుంచి మేము డిమాండ్ చేస్తున్నాను మీకు మీకు ఏమైనా ఉంటే పర్సనల్గా తీసుకోండి అమాయకమైన ప్రజలను ఇబ్బందులు పెట్టి కక్ష రాజకీయాలు చేయొద్దని డాక్టర్ శ్రీధర్ పిల్లా మీడియా ముఖంగా చెప్పడం జరిగింది, అనంతరం హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్న ఏఈకి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మత్స్కార నాయకులు కంబాల దాసు, కందరాడ ఎంపిటిసి పిల్లా సునీత, బిజెపి నాయకులు పిల్లా ముత్యాలరావు, పిల్లా దినేష్ మోటూరి మహేష్, వాకపల్లి సూర్యప్రకాష్, దుడ్డు రాంబాబు, గుర్రం గంగాధర్ బొండాడ జయరాజు పెన్ను పోతుల వీరబాబు, పలివెల నాని బాబు, అర్జెల నాగేంద్ర, కేసిరెడ్డి బుల్లి రాజు, కటారి తాతబ్బాయి, మరియు జన సైనికులు పాల్గొనడం జరిగింది.




## ఆక్వా రైతుల గిట్టుబాటు ధరలను పెంచాలని జుత్తుగ నాగరాజు వినతిపత్రం

శతఘ్ని న్యూస్: ఉండి, ఉభయగోదావరి జిల్లాల ఆక్వా రైతుల గిట్టుబాటు ధరలను పెంచాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కి స్పందన కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## వెలుగుబంద సచివాలయంలో జనసేన సోషల్ ఆడిట్



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం వెలుగుబంద సచివాలయం లెక్కల ప్రకారం 812 మందికి ఇళ్ల స్థలాలు కోసం లబ్ధిదారులను ఎంపిక చేసారు. కానీ ఇప్పటి వరకు లేఅవుట్ తీయలేదు. స్థలం ఎప్పటికి సెలెక్ట్ చేయాలి? పట్టాలు ఎప్పటికి ఇవ్వాలి? ఇక పాపం లబ్ధిదారులు ఇళ్ళు ఎప్పటికి నిర్మించుకోవాలి? జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి స్వరూప గంటా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 15 నవంబర్ 2022




# డాక్టర్ శ్రీధర్ పిల్లా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జనసేన వనసమారాధన





**15వేల మందికి పైగా జనసైనికులు**

**కుల మతాలకు అతీతంగా జనసేన కార్తీక సమారాధన**

శతఘ్ని న్యూస్: పిఠాపురం, కుల మతాలకు అతీతంగా పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు మరియు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీధర్ పిల్లా జనసేన కార్తీక వనసమారాధన – జనసైనికుల ఆత్మీయ సమావేశ కార్యక్రమం కని విని ఎరుగునటువంటి రీతిలో ఆదివారం నాడు కుల మతాలకు అతీతంగా నిర్వహించడం జరిగింది. జనసేన కార్తిక వన సమారాధన కార్యక్రమంలో ఊహించని రీతిలో జనసేన సముద్రం ఉప్పెనలా పొంగి 15వేల మందికి పైగా ఈ కార్తీక వనసమారాధనలో పాల్గొనడం జరిగింది. జనసైనికుల ఆత్మీయ సమ్మేళనంలో జనశ్రేణులు మరియు బీజేపీ నాయకులు కూడా పాల్గొనడం జరిగింది. అలాగే నిత్య గానాలు, పవన్ కళ్యాణ్ స్పీచ్ ల మధ్య జనసేనకు ఎప్పుడూ వెన్నంటే ఉంటూ తోడుగా ఉండే జనసేన నాయకులకు, వీరమహిళలకు, సేవా తాత్పర్యులకు, అలాగే మిత్రపక్షంగా ఉన్నటువంటి బీజేపీ రాష్ట్ర నాయకులకు గౌరవ సన్మానాలతో ప్రారంభమై జనసైనికుల జన సముద్రాన్ని చూసిన డాక్టర్ శ్రీధర్ పిల్లా వేదికపై మాట్లాడుతూ ఈ నాటి ముఖ్య అతిథి ముక్కా శ్రీనివాస్ ఆయన జిల్లాలోనే పార్టీ అధ్యక్షులు స్వయంగా వారే జగనన్న మోసాలు – జగనన్న ఇళ్ళు పేదలందరికీ కన్నీళ్లు అనే కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ఇక్కడి కార్యక్రమానికి రాలేనప్పటికి వారి సంఘీభావం ఫోన్ ద్వారా తెలిపారన్నారు. జనసైనికులు, వీర మహిళలు, నాయకులు అందరం కలిసి నేను కూడా ఒక జనసైనికుడిగా మీలో ఒకడిగా మనమందరం కలిసి ఈరోజు ఇక్కడ కులమతాలకు అతీతంగా రాజకీయం చెయ్యాలని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచన మేరకు ప్రధమ సిద్ధాంతాలైన కులాలను కలిపే ఆలోచన విధానం, మతాల ప్రస్తావన లేని రాజకీయమైన వాటిని అనుసరిస్తూ పెట్టడం దాన్ని నిరూపించే విధంగా ఈరోజు ఇక్కడ కులం మతాలకు అతీతంగా మేమందరం జనసైనికులం ఒకే కులం ఒకే మతంగా నిరూపించే విధంగా ఈ కార్తీక మాసం వనభోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతటి అశేష జనసంద్రోహంగా మారిన జనసైనికులను, వీరమహిళలను జనశ్రేణులను, నియోజకవర్గ ప్రజలను నాకు అందించిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ఆజన్మాంతం ఋణగ్రస్థుడునై ఉంటాను నిత్యం ప్రతి ఒక్క జనసైనికుల కష్టంలో తోడుగా ఉంటాను, ప్రతీ ఒక్కరికీ నా వంతు సహకారాన్ని మరింత అందించడానికి నేను ఎప్పుడూ ముందుంటానని ఈ సభాముఖంగా మరోసారి మీకు తెలియజేస్తున్నానని ఎంతో భావోద్వేదంతో జనసేన అనే ఒక పిలుపుమేరకు వేలాది మంది జనం ఇక్కడికి రావడం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వీర మహిళలకు, పిఠాపురం నియోజకవర్గ జనశ్రేణులకు, ప్రజలకు అలాగే కాకినాడ, రాజమండ్రి నుంచి వచ్చిన జనసైనికులకు, మిత్రపక్షం అయిన బీజేపీ పార్టీ నాయకులకు కూడా డాక్టర్ శ్రీధర్ పిల్లా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.





















# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV



మంగళవారం, 15 నవంబర్ 2022


## బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగనన్న ఇల్లు పేదలందరి కన్నీళ్లు





శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు మూడవ రోజు జగనన్న ఇల్లు – పేదలందరి కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలో టిడ్కో ఇళ్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దాదాపు మూడున్నర ఏళ్ళు కావస్తున్నా ప్రజల సమస్యలను పట్టించుకోకపోగా కనీసం ప్రజలకు ఎలాట్ అయిన ఇళ్ళు వాళ్లకి ఇవ్వకుండా వారి దగ్గర నుండి డబ్బులు లాక్కుని ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్న ఈ అధికార ప్రభుత్వం ప్రజల సొమ్మును అధికారుల జేబుల్లో వేసుకుని పథకాల పేరు చెప్పి దాదాపు 15 వేల కోట్ల రూపాయలు లూటీ చేసిందని టిడ్కో ఇళ్ళ ప్రజలకు ఎల్లప్పుడూ జనసేనపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## చిల్లపల్లి ఆధ్వర్యంలో 3వ రోజు జగనన్న ఇల్లు – పేదలందరికి కన్నీళ్లు



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జగనన్న ఇల్లు – పేదలందరికీ కన్నీళ్లు అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా 14వ తేదిన 3వ రోజు మంగళగిరి మండలం, నవులూరు పోతురాజు చెరువు దగ్గర ఉన్న టిడ్కో గృహాలను మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పరిశీలించి అక్కడ పరిస్థితులను ప్రభుత్వ పనితీరును తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలోనే పూర్తయిన ఇల్లు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలైనా ఇప్పటికీ ఆ ఇళ్లకు రంగులు మాత్రమే మార్చుకొని, లబ్ధిదారులకు ఇంకా ఇల్లు కేటాయించకుండా, ఈ వైసిపి ప్రభుత్వం చోద్యం చూస్తుంది. అలాగే నిన్న మంగళగిరి పట్టణంలోని టిడ్కో గృహాలకు వెళ్లి పరిశీలిస్తుండగా వైసీపీ కార్యకర్తలు అడ్డుకొని, మాకు అన్నీ బాగున్నాయి ఇక్కడ ఏ సమస్యలు లేవని లబ్ధిదారుల ముసుగులో ఉన్న వైసీపీ కార్యకర్తలు వాగ్వానవాదం చేశారు. దాదాపు 1700 పైచిలుకు ఉన్న లబ్ధిదారుల్లో మాకు దాదాపు 400 అర్జీలు జనవాణి కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చాయని, వాటి పరిశీలనలో భాగంగా మంగళగిరి టిడ్కో గృహాలకు వెళ్లితే నలుగురు వైసీపీ కార్యకర్తలు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని, ఎన్ని అడ్డంకులు వచ్చిన ప్రజల తరపున జనసేన పార్టీ పోరాడుతుందని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వారు కళ్ళు తెరిచి పేదలకు కట్టించిన ఇళ్లకు వచ్చి ఒకసారి చూసి, వాళ్లకి ఎలాంటి మౌలిక సదుపాయాలు కావాలో కల్పించాలని, లబ్ధిదారులకు ఇల్లులు తొందరగా కేటాయించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, మంగళగిరి– తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు (జే.ఎస్.ఆర్), మంగళగిరి నియోజకవర్గ నాయకులు చిట్టెం అవినాష్,తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శులు తిరుమలశెట్టి శ్రీధర్, సింగంశెట్టి శ్రీనివాసరావు, తాడేపల్లి మండల కార్యదర్శి చాముండేశ్వరి, కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు మున్నా శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ సీనియర్ నాయకులు ఉమామహేశ్వరరావు, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి కిషోర్, మంగళగిరి నియోజకవర్గ ఐటీ విభాగం కోఆర్డినేటర్ సింగంశెట్టి రాకేష్, మంగళగిరి మండల కార్యదర్శి కట్టా కృష్ణ, బేతపూడి గ్రామ నాయకులు వాసా శివన్నారాయణ, యర్రబాలెం గ్రామ అధ్యక్షులు సుందరయ్య, మంగళగిరి పట్టణ జనసేన పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జొన్నాదుల పవన్ కుమార్, మంగళగిరి మండల జనసేన పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ లీళ్ళ సాయి నందన్, చిల్లపల్లి యూత్ అధ్యక్షులు మేకల సాయి, మంగళగిరి మండల సోషల్ మీడియా కమిటీ సభ్యులు బేతపూడి వంశీ, పెనుమాక గ్రామ జనసైనికులు షేక్ బాషా, షేక్ రెహమాన్, షేక్ సైదా, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జనసేన ఆధ్వర్యంలో జగనన్న ఇల్లు – పేదలకు కన్నీళ్లు

శతఘ్ని న్యూస్: చిత్తూరు నియోజకవర్గం, గుడిపాల మండలం చీలాపల్లి పంచాయతీలోని చీలాపల్లి మరియు రాసనపల్లి గ్రామంలోనీ జగనన్న కాలనీలో "జగనన్న ఇల్లు – పేదలకు కన్నీళ్లు" (జగనన్న మోసం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరణి కవిత, జనసేన పార్టీ రాష్ట్ర ఐ.టి మెంబర్ ఉయ్యాల శ్రీనివాస్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎ.కె.శరవణ, చిత్తూరు జిల్లా ఐ.టి.కో ఆర్డినేటర్ సల్లా గవాస్కర్, చిత్తూరు నియోజకవర్గం ఐటి కో ఆర్డినేటర్ పృథ్వి రాజ్ మరియు వీర మహిళలు పుష్ప, జయంతి, గుడిపాల మండలం సీనియర్ నాయకులు మల్లెల శివ మరియు ఆది కేశవులు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి, హేమంత్ చక్రాల, సంయుక్త కార్యదర్శి సురేష్, ఐటి సభ్యులు– చంద్రబాబు, ప్రశాంత్, మురుగేష్, శివయ్య, మండల నాయకులు విష్ణు, మురళి కృష్ణ, శశాంక్, చిత్తూరు పట్టణ నాయకులు వినోద్, సురేష్, ఖాదర్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పాలకొల్లు టౌన్ టిడ్కో ఇల్లు సందర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పాలకొల్లు నియోజకవర్గం, పాలకొల్లు టౌన్ టిడ్కో ఇల్లు సోషల్ ఆడిట్లో భాగంగా పాలకొల్లు జనసేన నాయకులు టిడ్కో ఇల్లు సందర్శించడం జరిగింది.

## షేక్ మహబూబ్ మస్తాన్ అద్వర్యంలో జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్



శతఘ్ని న్యూస్: ఆత్మకూరు: జగనన్న ఇల్లు – పేదలందరికీ కనీళ్లు #JaganannaMosam అనే హాష్ టాగ్ లైన్ తో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశం మేరకు, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ ఆమోదంతో అనంత సాగరం మండలం, ఆమని చిరివేళ పంచాయితీ పరిధిలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ పర్యటించారు. ఈఅ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రం ఈ నెల 12 ,13,14 వ తారీకులలో "జగనన్న ఇల్లు – పేదలందరికీ కనీళ్లు" జగనన్న మోసం హాష్ టాగ్ 14వ తేదీన కార్యక్రమం విషయానికి వస్తే జగన్ రెడ్డి నవరత్నాల్లో కీలక అంశం అయినా పేదలందరికీ సొంత ఇల్లు అందిస్తాను అని వాగ్దానం చేసారు ముఖ్యమంత్రి . రాష్ట్రము లో 68 వేల ఎకరాలో 28 లక్షలు ఇల్లు ఇస్తాం అన మాట ఏమి అయింది అని అన్నారు. అనంత సాగరం మండలం లో 1030 పై చిలుకు జగనన్న ఇల్లులు ప్రభుత్వం. అందులో ఆమని చిరివెళ 40 పైగా జగ్గన్న కాలనీ ఇచ్చినది. 4 వ సంవత్సరం నడుస్తునా ఇప్పటికి ఒక్కఇల్లు కూడా లబ్దిదారులకు పూర్తిగా అందించలేకపోవటం నిజంగా జగన్ రెడ్డి ప్రభుత్వానికే సిగ్గు చేటు అన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులతో కలిసి సందర్శించి ఇళ్ల లబ్ధి దరుల బాధితులకి అండగా జన సేన పార్టీ అండగా నిలబడుతాం అని చెప్పడం జరగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022





## సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ కు జనసేన వినతిపత్రం



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, పేదవారికి అందరికీ ఉచిత నివాస గృహాలు కల్పించే సాకుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అతిపెద్ద భూదందాను చేపట్టిందని, ఇందులో అక్రమాలను వెలికి తీసి ప్రభుత్వ పెద్దల అవినీతి కుట్రను రట్టు చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు చేపట్టిన సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం వారు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుతో కలిసి సత్తెనపల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రాన్ని అందించడం జరిగింది. సత్తెనపల్లి పట్టణ పరిధిలో టిడ్కో గృహాలు, జగనన్న కాలనీ గృహాలు మంజూరుకు ఎంతమంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగింది, టిడ్కో గృహాల మంజూరుకు లబ్దిదారుల నుండి ఎంతెంత ధరావత్తు వసూలు చేశారు, వారందరికీ నివాస గృహాలు కేటాయించారా, జగనన్న కాలనీల కోసం ఎంత మేరకు ప్రభుత్వ భూములను ఉపయోగించారు, ప్రైవేటు వ్యక్తుల నుండి ఎంత మొత్తంలో భూములను కొనుగోలు చేశారు, జగనన్న ఇల్లు ఎంతమందికి కేటాయించారు, ప్రస్తుతం సదరు టిడ్కో మరియు జగనన్న కాలనీల స్థితిగతులు ఏమిటి అను పలు ప్రశ్నలతో కూడిన సమాచారం కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తవిటి భవన్నారాయన, సత్తెనపల్లి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, వీర మహిళలు నామ పుష్పలత, తిరుమలశెట్టి మల్లీశ్వరి, జనసైనికులు తిరుమలశెట్టి సాంబశివరావు, సుబ్బు, నంద్యాల శ్రీకాంత్, రాట్నాల సోమశేఖర్, తిరుమల సాంబశివరావు, రాయుడు బాలకృష్ణ, ఆకుల శ్రీనివాసరావు, షేక్ ఖాజా, సిసింద్రీ, షేక్ జమాల్, శేషు, కొండలు, తమ్మిశెట్టి మహేష్, కూరాకుల మహేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మలిశెట్టి వెంకటరమణ అద్వర్యంలో జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్




శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయిన తర్వాత నిర్వాసితులైన వందలాది కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ గారి కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇల్లు కూలిపోయిన ప్రతి ఒక్కరికి ఆరు నెలల లోపు ఐదు లక్షల రూపాయలతో ఇల్లు పునర్నిర్మాణం చేసి వారికి కొత్త ఇంటి కల సహకారం చేస్తానని గత సంవత్సరం డిసెంబర్ లో వరాలు కురిపించి వెళ్లి దాదాపు సంవత్సరం అవుతున్నా నిరాశ్రయులైన వారికి ముందుగా ఇల్లు కట్టి ఇస్తామని తర్వాత బేసి మట్టం వేసుకున్న తర్వాత బిల్లులు చెల్లిస్తామని.. కట్టుకొని పక్షంలో తిరిగి ఆ స్థలాలను లాక్కుంటామని బెదిరించగా.. స్థలం తీసుకున్న ఆ ప్రాంత ప్రజలందరూ ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని నమ్మకంతో అప్పులు చేసి బేసి మట్టం వేసుకుని దాదాపు 6 నెలలు అయినా కూడా బిల్లు కూడా చెల్లించలేదని చాలామంది ఆ ప్రాంతాలు వదిలి వలస వెళ్లిపోయారని, అలాగే అక్కడ ఇచ్చిన స్థలాలు కూడా ఇదివరకు ఇచ్చిన దళిత కుటుంబాల నుంచి మూడు ఎకరాలు లాక్కొని ఇల్లు కూలిపోయిన వారికి ఐదు సెంట్లు స్థలం ఇచ్చి పేరు మాత్రం జగనన్న కాలనీలు అని పెట్టుకుంటున్నారని పెట్టుకున్నా కూడా బిల్లులు చెల్లించలేదని అప్పులు చేసుకున్నా ఇల్లు పూర్తి గాక ఇల్లు లేక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నామని ఆయా ప్రాంత ప్రజలు వారి బాధ ను జనసేన నాయకులకు తెలియచేశారు. పులపత్తూరు పంచాయతీలో ఊరు మొత్తం కొట్టుకొని పోగా రోడ్డుకు ఒకవైపున ఉన్న వైసీపీకి ఓటు వేసిన వర్గానికి మాత్రమే ఇంటి పట్టాలను ఇచ్చారని ఓటు వేయని దళిత సామాజిక వర్గానికి ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని ఆ ప్రాంత పేదలు తెలియజేశారు. అధికారిక లెక్కల ప్రకారం డబ్బులు ఇచ్చేసినట్లు చూపిస్తున్నా బిల్లులు పేద ప్రజలకు అందకపోవడం జగనన్న హౌసింగ్ స్కాం అని పేదల ఇళ్ల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అతిపెద్ద స్కాం జరిగిందని నిధులను పక్కదారి పట్టించారని దీని మీద సమగ్ర సర్వే జరిపి పులపత్తూరు దళిత కుటుంబం పాటూరు వెంకటసుబ్బమ్మ కుటుంబం నుంచి లాక్కున్న భూమికి ప్రభుత్వం పరిష్కారం చెల్లించాలి లేదా ప్రత్యామ్నాయ మార్గంగా వేరే చోట భూమిని వారికి ఇవ్వవలసిందిగా అలాగే నిరాశ్రయులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వమే సత్వరమే ఇల్లు నిర్మించి అలాగే పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయవలసిందిగా చేస్తున్నామని రాజంపేట జనసేన పార్టీ నాయకులు వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఆశలతో కడప జిల్లా బిడ్డ సీఎం అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అనుకుని ఓటు వేసిన ప్రజలను నట్టేటిన ముంచేసింది ఈ ప్రభుత్వం అని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఎం వెంకటేశ్వరరావు గారు వైసీపీ వైఖరి మీద తీవ్రంగా మండిపడ్డారు. తాడేపల్లి పాలెస్ లో పనిచేస్తున్న సీఎం ప్రజలలో సమస్యలను పరిష్కరిస్తే తప్ప వైసీపీకి రాష్ట్రంలో భవిష్యత్తు లేదని ప్రత్యామ్నాయంగా జనసేన పార్టీ ఎదుగుతున్నదని పేదల తరఫున ఈ ప్రభుత్వంతో పోరాడి అన్నమయ్య డ్యాం కోల్పోయిన ప్రాంతాలలో నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని రాజంపేట జనసేన పార్టీ నాయకులు బాల సాయి కృష్ణ వారికి మాట ఇచ్చారు. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ గారిని కూడా అన్నమయ్య డ్యాం ద్వారా నష్టపోయిన ప్రాంతాలకు తీసుకొస్తామని జనసేన పార్టీ నాయకులు కత్తి సుబ్బరాయుడు, వీరయ్య ఆచారి, భాస్కర పంతులు, తాళ్లపాక శంకరయ్య తదితరులు ఆయా ప్రాంత ప్రజలకు భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కడప జిల్లా లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ కత్తి సుబ్బరాయుడు, జడ్డా శిరీష చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు చంగల్ రాయుడు, గోవర్ధన్ ఆచారి, భాస్కర పంతులు వీరయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## బేతపూడి అనిల్ నివాళులర్పించిన చిల్లపల్లి శ్రీనివాసరావు



శతఘ్ని న్యూస్: మంగళగిరి మండలం, బేతపూడి గ్రామం, బాపూజీ నగర్ చెందిన జనసైనికుడు బేతపూడి అనిల్ ఆదివారం మరణించడం జరిగింది. సోమవారం బాపూజీ నగర్ లో వారి స్వగృహానికి వెళ్లి అనిల్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మరియు నాయకులు కార్యకర్తలు. తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, జనసేన పార్టీ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, జనసేన పార్టీ తరఫున వారి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## దొడ్డిపల్లిలో జగనన్న కాలనీలో జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు




శతఘ్ని న్యూస్: చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు నగరం, దొడ్డిపల్లి లో జగనన్న కాలనీలో జగనన్న ఇల్లు – పేదలకు కన్నీళ్లు (#ఝగనన్నమొసం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరణి కవిత, జనసేన పార్టీ రాష్ట్ర ఐ.టి మెంబర్ వుయ్యాల శ్రీనివాస్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎకె.శరవణ మరియు వీర మహిళలు పుష్ప, జయంతి, వినోద్, సురేష్, ఖాదర్, నూర్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022




## గొడిచెర్ల గ్రామంలో జగనన్న ఇల్లు-పేదలందరికీ కన్నీళ్లు

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జగనన్న ఇళ్ళలో అవకతవకలపై ప్రతీ గ్రామంలో డిజిటల్ క్యాంపెయిన్ గా నిరసన తెలియజేయాలని పిలుపునివ్వడం జరిగింది. రాష్ట్ర నాయకులు గెడ్డం బుజ్జి ఆదేశాలు మేరకు నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో #JaganannaMosam హాష్ టాగ్ తో నిరసన తెలియజేశారు. జనసేన నాయకులు నల్లల రత్నాజి మాట్లాడుతూ గొడిచెర్ల గ్రామంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు కనీసం రవాణా మార్గంగాని నీటి సదుపాయం లేకపోవడం వలన స్థలాలు ఇచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికి ఒక లబ్ధిదారుడు కూడా కనీసం సంకుస్థాపన కూడా చేయలేదు. పేదలకు ఇళ్ళు నిర్మించుకోలేక పేదలకు ఇళ్ళు కన్నీలుగానే మిగిలాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఆచంటి వీరబాబు, సత్తిబాబు, సురేష్, నానాజి, గణేష్, కోటి, నాగు, చరణ్, నాని, సాయి, శివ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చిర్రి బాలరాజు అద్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన



శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం, కొయ్యలగుడెం మండలం, సరిపల్లి గ్రామ పంచాయితీ జగనన్న కాలనీని పవన్‌కళ్యాన్‌గారి పిలుపు మేరకు ఇంచార్జ్ చిర్రి బాలరాజు అద్వర్యంలో జనసేన నాయకులు కార్యకర్తలు పరిశీలించడం జరిగింది. ఇక్కడ దాదాపు 50 ఇళ్ళకు పైగా కడతామని ప్రారంభాలు చేసి కేవలం రెండు, మూడు భేస్‌మెంట్లు మాత్రమే నిర్మించి పక్కన పడేసారు ఇక్కడం కొండ ఒకపక్క క్వారీ 50 అడుగులోతు నిండా నీరు కాలనీ ప్రదేశమే భయానకం ఇక్కడ స్థానిక లబ్ధిదారులు కూడా మాతో వచ్చి మొర పెట్టుకున్నారు మీరు ఇళ్ళు కట్టుకోకపోతే స్థలం వెన్నక్కి తీసేసుకుంటాం అంటున్నారట మొదట వాళ్ళే కడతామని మళ్ళీ ఇలా అంటే మేము పేదలం ఎలా కట్టుకోగలం తీసేసుకుంటే తీసేసుకోండి అంటాం అని బోరుమంటున్నారు. అధినేత అంతరంగం జగనన్న ఇళ్ళు పేదలందరికీ కన్నీళ్ళు ఇక్కడ స్పష్టంగా కనబడ్డాయ్. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు తోట రవి, స్థానిక పంచాయితీ సర్పంచ్ తాడేపల్లి గోపి, సీనియర్ నాయకులు చోడిపిండి సుభ్రమణ్యం, జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ, అప్పన ప్రసాద్, మాదేపల్లి శ్రీనివాస్, కసుకుర్తి ఉమ, పసుపులేటి రాము, కొయ్యలగుడెం మండల కమిటీ సభ్యులు, సరిపల్లి, గ్రామ కమిటీ సభ్యులు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## డా. వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలం, బడిమేల గ్రామము మరియు పంచాయితిలో జనసేన పార్టీ తరుపున నిర్వహించిన జగనన్న ఇల్లు ప్రజల కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా సోమవారం జనసేన పార్టీ పాడేరు, అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా..వంపూరు గంగులయ్య పాడేరు, జి.మాడుగుల మండల నాయకులు జగనన్న కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా డా..గంగులయ్య మాట్లాడుతూ.. బడిమేల గ్రామంలో జగనన్న ఇల్లు పథకం ద్వారా ఇల్లు మంజూరు చేశారు.. బిల్లు మరిచారు అంటూ ఎద్దేవా చేశారు. అలాగే ఈ ప్రభుత్వం గడప గడప కి వైసీపీ ప్రభుత్వం అంటూ యాత్ర చేస్తున్నారు ఆ గడపల్లో సందర్శిస్తే ఈ విషయాలు మీ దృష్టిలో రాలేదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఇల్లు పథకం అట్టహాసంగా ప్రారంభించి ఇప్పుడు మీరు ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టేసి ప్రజలు మా వైపే ఉన్నారని ఎలా అనుకుంటున్నారో అర్థం కావట్లేదన్నారు. ప్రజలకు కల్పించాల్సిన మౌళికసధుపాయలను కూడా రాజకీయాంశలుగా చూడటం బహుశా వైసీపీ మార్క్ రాజకీయం కాబోలు గిరిజన ప్రాంతాల్లో గృహపధకాలకు అత్యంత ప్రాముఖ్యత ఉంటుంది. ఎందుకంటే పేద ఆదివాసీలు సొంత ఇంటి కల జీవిత కల ఆ కలను ఒక కలగానే మిగిలిపోయింది. ఇప్పుడు జగనన్న ఇల్లు జగమొండి బిల్లు పథకం చాలా చక్కగా అమలు చేశారు. ఇంకా ఎన్నాళ్ళు ఈ దాష్టికాలు చేస్తారు త్వరలోనే మీ ప్రభుత్వానికి చరమ గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని ఉద్ఘాటించారు. గడప గడపకు వైసీపీ అంటూ ప్రచార ఆర్భాటాలకు పోతున్నారు తప్పితే ఆ గడప ఈ పేద ప్రజలు గడప నిర్మాణానికి కొరకు ఎంత వరకు మేలు చేసారని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ ఇన్చార్జ్ డా వంపూరు గంగులయ్య గారితో పాటుగా పాడేరు మండల నాయకులు, తరడ రమేష్ నాయుడు, కొర్ర కమల హసన్, వంతల ఈశ్వర్ నాయుడుఅశోక్ సాలేబు, సత్యనారాయణ మజ్జి అశోక్ కుమార్ కిలో, సంతోష్ మజ్జి, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, పవన్, మస్తాన్, చందు, తల్లే కృష్ణ, గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.



## గర్భన సత్తిబాబు ఆద్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, పాలకొండ మండలం లుంబూరు గ్రామంలో ప్రభుత్వం అందచేసిన జగనన్న ఇళ్ల స్థలాలను నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భన సత్తిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలాది ఇళ్లను మంజూరు చేశామని, అందులో భాగంగా ఇప్పటివరకు దాదాపు 50 శాతం ఇళ్లను పూర్తిచేశామని చెబుతూ పేదలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.చాలాచోట్ల ఇప్పటివరకు పనులు కూడా పూర్తిగా ప్రారంభం కాలేదని కానీ ప్రభుత్వం పూర్తి చేసినట్లు చెబుతున్నారని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్నట్టు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఈ యొక్క ఇళ్ల స్థలాలను పర్యటించి వీరందరికీ న్యాయం జరిగేలా జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్


శతఘ్ని న్యూస్: భీమవరం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అదేశానుసారం జగనన్న ఇల్లు – పేదలందరి కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా నందమూరిగురువు, పెరికిపాలెం గ్రామాలలో జగనన్న లే అవుట్ లను జనసైనికులు, వీరమహిళలు సందర్శించి లబ్ధి దారులతో మాట్లాడి వారు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకొని నిజ నిజాలు వెలుగులోకి తీసుకువచారు మీ తరుపున మేము పోరాడటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జనసైనికులు, వీర మహిళలు భారీ ఎతున్న తరలి వచ్చారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022







## శివదత్ బోడపాటి ద్వర్యంలో జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం: జగనన్న ఇల్లు పేదల పాలిటి కన్నీళ్లు కార్యక్రమంలో బాగంగా జనసేన పార్టీ స్టేట్ సెక్రెటరీ శివదత్ బోడపాటి మాట్లాడుతూ నీలకుండీలు ప్రాంతంలో 104 లబ్ధిదారులకు ఇల్లు స్థలాలు కేటాయిస్తే ఒక నలుగురు మాత్రమే పునాది వరకు కట్టి వదిలేసారు ఇదండీ సంగతి మరేమంటారు దీనిని మోసం అనకపోతే. చందనాడ ప్రాంతంలో పూర్తిగా కొండను లబ్ధిదారులకు ఇచ్చిన పరిస్థితి, దారి మర్గానికైతే దిక్కేలేదు, ఇంత దారుణంగా వుంది ఈ #JaganannaMosam దారుణమైన మోసానికి తెరలేపిన స్థానిక ఎమ్మెల్యే గొల్లబాబూరావు, ప్రతీ కొండనీ అక్రమంగా తవ్వుతూ గ్రావెల్ అమ్మకాలు చేస్తున్న ఎమ్మెల్యే అనుచరులు. అసలు మీకు పెర్మిషన్ వుందా ?. వుంటే చూపించండి ఎమ్మెల్యే బాబూరావు. ఇలా అడ్డగోలుగా ఎన్ని మోసాలు చేస్తారు జగన్ రెడ్డి, ఎధైనా నీకు ఎస్సీ నియోజకవర్గం అంటే బాగా చిన్న చూపు అని శివదత్ బోడపాటి ఎద్దేవా చేసారు.

## ట్రెండ్స్ మెన్స్ వేర్ అదినేతలకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: పిఠాపురం టౌన్ నందు గల హరివిల్లు రెస్టారెంట్ ఎదురుగా జనసేన నిస్వార్ధ కార్యకర్త కొండపల్లి శివ సోదరులు రమేష్ మరియు టి వీరబాబు లు ట్రెండ్స్ మెన్స్ వేర్ అనే నూతన బట్టల షాపులు ప్రారంభించుకున్న సందర్భంలో అందుబాటులో లేక సోమవారం వారి జనసేన పార్టీ నాయకులు పిల్లా సునీత, సూర్యనారాయణ, ఎంపీటీసీ కందరడా (దినేష్), జడ్పీటీసి అభ్యర్థి వుట నానిబాబు, మండల కమీటీ నాయకులు గంజి గోవిందరాజు, వాకపల్లి సూర్య ప్రకాష్, తదితర జనసైనికులుతో కలిసి వారి యొక్క వ్యాపార అభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## యానాది కుటుంబాలకు అండగా మోపిదేవి మండల జనసేన

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ, మోపిదేవి పంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న 7 యానాది కుటుంబాలకు సరైన నివాసం లేదు, కొందరికి ఆధార్ కార్డ్ మరియు రేషన్ కార్డ్ లేదు మరియు వృద్ధ వయసు వారికి పింఛన్ కూడా రాట్లేదు అలాగే కనీసం అధికారులు గానీ ప్రభుత్వ సచివాలయ సిబ్బంది కూడా పట్టించుకోట్లేదు అని నిరుపేద యానాది కుటుంబాలు జనసేన నాయకులు దగ్గర వారి బాధలు చెప్పుకున్నారు వారికి అండగా ఉంటాం అని మాట ఇచ్చి ఈరోజు మోపిదేవి మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర వారి సమస్యలు పరిష్కరించాలని వారికి ప్రభుత్వం పూర్తిగా సహకరించాలని మోపిదేవి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పూషాడపు రత్నగోపాల్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి అర్జీ ఇవ్వండి జరిగింది. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల పార్టీ ఉపాధ్యక్షురాలు కొక్కిలిగడ్డ ప్రభుకుమారి, ఉపాధ్యక్షులు మెరకనపల్లి నరేష్, బోగిరెడ్డి సాంబశివరావు, యడ్లపల్లి అజయ్, ప్రధాన కార్యదర్శి ఆకుల పవన్ కళ్యాణ్ మరియు మండల నాయకులు రేపల్లె సీతారామాంజనేయులు, బాదర్ల లోలాక్ష నాయుడు, అర్జా కిరణ్ కాంత్ మరియు జనసైనికులు రేపల్లె నాగేంద్ర బాబు, హరికృష్ణ, రాఘవ కూరేటి పాల్గొన్నారు.

## మాడుగుల జనసేన ఆద్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన



శతఘ్ని న్యూస్: మాడుగుల నియోజకవర్గం, మాడుగుల మండలం, మాడుగుల పంచాయతీలో కోన వాళ్ళ పాకలు దగ్గర జగన్న కొలని కింద సుమారు 77మందికి ఇల్లు పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇక్కడ కనీసం ఒక్క ఇల్లు నిర్మాణం కూడా జరగలేదు,కారణం ఏంటి అంటే రహదారి మార్గం సరిగలేకపోవడం వలన లబ్ధిదారులకు ఇబ్బందులు ఉంటే చోట ఇల్లు స్థలాలు ఇవ్వడం వలన, ఆరోజు జగన్ గారు అధికారం కోసం ఒకల(ఇల్లు నిర్మించి ఇస్తాం అన్నారు( మాట్లాడి, అధికారం వచ్చిన తరువాత ఒకలా (స్కీం యిస్తారు 180 అని చెప్పడం) మాట్లాడి ప్రజలను మోసం చేశారు అని జనసేన పార్టీ జనశైనుకులు చెప్పడం జరిగింది. జగన్న ఇల్లు–పేదలకు కన్నీళ్లు గా మరేయి తప్ప ప్రజలు మేలు జరగలేదు అని చెప్పడం జరిగింది, ఇయొక్క కార్యక్రమంలో కోళ్ల చిన్నా, రాకెట్ నూకరాజు, వేపాడా నాగు, మంచాల శివ, అచ్చుట్, శివ, ప్రకాష్, మరికొంత మంది జనశైనుకులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్లు – పేదలందరికీ కన్నీళ్లు



శతఘ్ని న్యూస్: డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమం డా.బి ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మామిడికుదురు మండలం ఈదరాడ జగన్న కాలనీలో పేదవారికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు యెరుబండి చిన్ని, బొంతు సుధాకర్, నక్కా రామారావు, వై. చిట్టిరాజా చుట్టగుల్ల బుచ్చిబాబు, పెదపూడి ప్రసాద్, బడుగు శ్రీనివాస్, బొంతు భానుప్రకాష్, ఎమ్. హేమంత్ కుమార్, వై.రఘు, జి.సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోతిన మహేష్ ను మర్యాదపూర్వకంగా కలసిన తిరుపతేంద్ర

శతఘ్ని న్యూస్: పుట్టపర్తి: జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర వడ్డెర యువజన సంగం అధ్యక్షులు డాక్టర్ పల్లపు తిరుపతేంద్ర, సంగం నాయకులు.




## ఎచ్చెర్ల జనసేన ఆద్వర్యంలో జగనన్న ఇల్లు పేదల పాలిటి కన్నీళ్లు

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజవర్గం, రణస్థలం మండలంలో రణస్థలం పంచాయతీలో జేఆర్ పురం పంచాయతీలో జగనన్న ఇళ్ళు కేటాయించి మూడున్నర సంవత్సరాలు అవుతుంది. ఈ స్థలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి జగనన్న ఇల్లు ఎటువంటి నిర్మాణం జరగలేదు ఈ జగన్ ప్రభుత్వం జనాలు మోసం చేసింది. జనసేన పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తూ పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనసేన పార్టీ రణస్థలం మండలం నాయకులు కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు దాన్నాన చిరంజీవి రెడ్డి, భాస్కరరావు, సువ్వాడ రామారావు, పిన్నింటి సురేష్, శ్రీను పంప్, ప్రేమ్ కుమార్ రెడ్డి, ఆదినారాయణ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం


మంగళవారం, 15 నవంబర్ 2022




## అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న బత్తుల దంపతులు







శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గ, కోరుకొండ మండలం, గాడల గ్రామం అడ్డాల శివ చక్రవర్తి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి శుభాశీస్సులు తీసుకున్న రాజనగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ వారి సతీమణి బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు జనసేన శ్రేణులు రాజానగరం నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.



## గిద్దలూరు జనసేన ఆద్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన

శతఘ్ని న్యూస్: గిద్దలూరు నియోజకవర్గం, అర్ధవీడు మండలం, పాపినేనిపల్లి గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన జగనన్న కాలనీలను సోమవారం జనసేన పార్టీ ఇంచార్జి బెల్లంకొండ సాయి బాబా గారు పరిశీలించడం జరిగింది ఈ లేఔట్ లో 141 గృహాలు కేటాయించగా ఒక్కరు కూడా బేస్మెంట్ కూడా ప్రారంభించలేదు కారణం ఊరికి దూరంగా కొండ ప్రాంతంలో స్థలాలను కేటాయించడమే అని జనసేన పార్టీ ఇన్చార్జి బెల్లంకొండ సాయి బాబా గారికి తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే ప్రజా ఆమోదయోగ్యమైన ఇంటి స్థలాలను కేటాయించాలని సాయిబాబా గారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కాల్వ బాల రంగయ్య అర్ధవీడు మండల అధ్యక్షుడు అల్లూరయ్య సిద్ధం వెంకటేశ్వర్లు శేషాద్రి నాయుడు అటు కర్ర వెంకటేశ్వర్లు అంబటి దాసు బాబు కొంకేల రంగస్వామి వీరనాల్ల శివ కేశవ వీరగళ్ళ శ్రీకాంత్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## టెక్కలి జనసేన ఆద్వర్యంలో జగనన్న ఇళ్ళు పేదల పాలిటి కన్నీళ్లు



శతఘ్ని న్యూస్: టెక్కలి నియోజకవర్గం: జగనన్న ఇళ్ళు –పేదలందరికీ కన్నీళ్లు జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమం టెక్కలి నియోజకవర్గం, కోటబొమ్మాలి మండలం కురుడు పంచాయతీ పరిధిలో పరిశీలించిన జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గం నాయకులు మేదిబోయిన సుధీర్, పల్లి కోటేశ్వరరావు అధ్వర్యంలో కొండ ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించడంతో లబ్ది దారులు ఎవరు ఇల్లు కట్టుకోవడానికి ఆసక్తి చూపించడం లేదు అని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నలుగురు, ఐదుగురు వెక్తులతో శీతల గదుల్లో తీసుకున్న నిర్ణయాలకు రాష్ట్ర ప్రజలు బలవుతున్నారు. నివాసయోగ్యం లేని, మౌలిక సదుపాయాలు లేని కొండ ప్రాంతాల్లో ఇల్లు ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ... రాష్ట్ర ప్రజలను అప్పుల ఉబిలో నెట్టుతున్నారు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియజకవర్గం టెక్కలి నాయకులు సంతోష్, వినోద్, రమేష్, చందు, ప్రసాద్, జనార్ధన్, శ్రీను పట్నాయక్, ఉదయ్, పవన్, జనసైనికులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పెనుకొండ జనసేన ఆద్వర్యంలో జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్

శతఘ్ని న్యూస్: పెనుకొండ నియోజకవర్గం: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మరియు పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు. జనసేన పార్టీ రొద్దం మండల అధ్యక్షులు యు గంగాధర ఆధ్వర్యంలో జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లు మరియు జగనన్న మోసం ప్లకార్డ్స్ తో సోషల్ ఆడిట్ నిర్వహించడం జరిగింది. జగనన్న కాలనీలలో జరుగుతున్న అవినీతి అక్రమాలను గురించి ఎం ఆర్ ఓ ఆఫీసు కి వెళ్ళి అధికారులతో పరిశీలించి.. వాటిని అతి త్వరలో పరిష్కరించాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## నందికొట్కూరు జనసేన ఆద్వర్యంలో జగనన్న ఇల్లు పేదల పాలిటి కన్నీళ్లు



శతఘ్ని న్యూస్: నందికొట్కూరు: జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లు అనే కార్యక్రమం నందికొట్కూరు నియోజకవర్గం లోని పగిడ్యల మండలంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నుండి నల్లమల రవికుమార్, బోరెల్లి వెంకటేశ్, కాకర్ల కిరణ్, కర్నాటి మల్లికార్జున తదితరులు రావడం జరిగింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలో నాలుగు గ్రామాలకు కలిపే ఒకే చోట జగనన్న గృహాలు ఇవ్వడం జరిగింది. కానీ కనీసం 5 శాతం గృహాలు కూడా పూర్తి కాలేదు. చాలా మంది ప్రజలు కట్టించుకోలేని పరిస్థితి ఉండడంతో వారికి మంజూరైన గృహాలు ప్రభుత్వం రిటర్న్ తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చేది 1,80,000 రూపాయల మెటీరియల్ ప్లస్ నగదు. ప్రభుత్వము గృహాలు మంజూరు చేసింది పేద ప్రజల కొరకు వారు ఈ లక్షా ఎనభై వేల రూపాయలతో ఎలా గృహాన్ని పూర్తి చేస్తారు? మంజూరైనటువంటి గృహాలు ప్రభుత్వం రిటర్న్ తీసుకున్న వారికి తిరిగి వారికి ఇవ్వాలని నందికొట్కూరు నియోజకవర్గం జనసేన పార్టీ తరపునుండి డిమాండ్ చేయడం జరిగింది.

## కాకినాడ రూరల్ జనసేన ఆద్వర్యంలో జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు 3వ రోజుసోమవారం గ్రామ సచివాలయాల్లో సోషల్ ఆడిట్ ని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పిఏసీ సభ్యులు కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ ఆదేశానుసారం కాకినాడ రూరల్ కరప మండలం కరప గ్రామ అధ్యక్షులు పెకేటి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామసచివాలయంలో సోషల్ ఆడిట్ ద్వారా జగనన్న ఇళ్ల లబ్ధిదారులు వివరాలు తెలియచేయాలనీ కోరుతూ వినతిపత్రాన్ని ఇచ్చే కార్యక్రమంలో పాల్గొని సచివాలయం అధికారికి వినతి పత్రం అందించిన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, భోగిరెడ్డి గంగాధర్... ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పేపకాయల అంజనీ పవన్ కుమార్, జిల్లెల్ల ప్రసాద్, కాకినాడ రూరల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ నల్లే ప్రసన్న కుమార్, స్థానిక నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022





## ఈ వైసీపీ ప్రభుత్వంలో అన్నీ మోసపూరిత వాగ్దానాలే జనసేన పల్లెపోరులో బొలిశెట్టి శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, అధికారం రాకముందు ఇచ్చిన వాగ్దానాలు అధికారం వచ్చాక వైసీపీ ప్రభుత్వం పక్కకు పెట్టిందని బొలిశెట్టి అన్నారు. తాడేపల్లిగూడెం లింగారాయుడు గూడెం గ్రామంలో సోమవారం జరిగిన పల్లె పోరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దాదాపు మూడున్నర ఏళ్లు కావస్తున్న ప్రజల సమస్యలను పట్టించుకోకపోగా పట్టణంలో, గ్రామంలో జగనన్న కాలనీలో అవకతవకలు జరిగాయని తాడేపల్లిగూడెం శ్రీనివాస్ అన్నారు. ఇకనుంచి ప్రతి సమస్యపై ప్రభుత్వంపై ఉద్యమం బావుట ఎగురవేస్తామన్నారు. ఇసుక కొరత విద్యుత్ లైన్లు రహదారులు డ్రైనేజీల నిర్మాణం ఇలా ప్రతి మౌలిక సదుపాయల గురించి ప్రజల తరపున ప్రభుత్వంపై తిరగబడతామన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం రూరల్ మండల అధ్యక్షులు అడపా ప్రసాద్, లింగారాయుడు గూడెం జనసేన నాయకులు జనసైనికులు మరియు తాడేపల్లిగూడెం జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.





## మాకినీడి శేషుకుమారి ఆధ్వర్యంలో జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లు




శతఘ్ని న్యూస్: పిఠాపురం, వైసిపి నాయకులు జగనన్న ప్రభుత్వం భయపెట్టి స్థలం లేకుండా అని చెప్పి బలవంతంగా ఎంత వరకు నివాసయోగ్యంలేని స్థలాల్లో ఇల్లు కట్టించాలని వర్షం పడితే స్థానికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి విమర్శలు గుప్పించారు. జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు గొల్లప్రోలు మండలంలో ఆమె పర్యటించి స్థానికంగా 2500 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చిన ప్రదేశాన్ని ఆమె పరిశీలించి స్థానిక లబ్ధిదారులతో, ప్రస్తుత కాలంలో ఆ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న వారితో ఆమె వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు చెప్పిన వివరాలు ప్రకారం నివాసం లేని వారికి కాకుండా అనర్హులకు, ఇల్లు ఉన్నవారికి, ప్రభుత్వ సానుకూలపరులకు పట్టాలు ఇచ్చారని స్థానికులు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు రోజులుగా మా జనసేన పార్టీ తరపున నేను మరియు నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, కార్యవర్గం నియోజవర్గం పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీలో విస్తృతంగా పర్యటించాం. ఈ సందర్భంగా మేము కనుగొన్న లోపాలు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇచ్చిన స్థలాల్లో నివాసయోగ్యమైన స్థలాలు స్థానికుల వివరాల ప్రకారం 20 శాతం కూడా లేవని, గ్యాస్ లైన్ పైపులు పైన, హై టెన్షన్ లైన్ల కింద, కొండలు తవ్వి, చెరువుల్లో, కాలువ ముప్పు ప్రాంతాల్లో మీరు ఇచ్చిన స్థలాలు కనీస సౌకర్యాలు కూడా లేవని, స్థలాలకు కొనుగోలు అక్రమాలకు పాల్పడి మార్కెట్ రేటు కన్నా ఎక్కువ కొనుగోలు చేశారు. ఇది ఎలా ఉంచితే స్థలాల కేటాయింపు విషయంలో పేదలకు కాకుండా వైసిపి సానుకూలపరులకు, అనర్హులకు, ఇల్లు ఉన్నవారికి ఇచ్చారన్నారు. ఈ వైఖరిని మీరు కొనసాగించడం వల్ల పేదలు, నివాసం లేనివారు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. కనీసం మీరిచ్చిన స్థలాల్లో కరెంటు లైన్లు, వాటర్ లైన్లు, వెళ్లడానికి రహదారులు కూడా లేవని అలాంటి స్థలాలను ఎందుకు కేటాయించాలని ఆమె విమర్శించారు. ఒక ఊరికి స్థలం ఊరికి దాదాపు రెండు నుంచి పది కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని అలాంటి స్థలాలు ఇల్లు కట్టుకోవడానికి భయంకర పాములతో, ఇతర విషజీవాలతో ఉన్నాయన్నారు. కనీసం ఇప్పటికైనా నీ ప్రభుత్వం తీరు మార్చుకొని ఇచ్చిన స్థలాలకు కనీస అవసరాలు అయినా రోడ్డు, తాగునీరు, విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల అధ్యక్షుడులు అమరాది వల్లి, పట్టా శివ, గోపు సురేష్, గున్న బత్తుల రాంబాబు, మేళం బాబీ, యాండ్రపు శ్రీనివాస్, వినుకొండ అమ్మాజీ, వినుకొండ శిరీష, కంద సోమరాజు, పబ్బిరెడ్డి ప్రసాద్, ఇజ్రాయిల్, సురేంద్ర, దుర్గాప్రసాద్ మరియు జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యంలో జగనన్న ఇళ్ళు -పేదలందరి కన్నీళ్లు





శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు నియోజకవర్గంలోని పొందూరు లో జగనన్న ఇళ్ల స్థలాలను పరిశీలించారు. మండలంలోని తొలాపి, రాపాక, పొందూరులో పర్యటించిన రామ్మోహన్ ప్రభుత్వం పేదలకు కేటాయించినట్లు చెబుతున్న ఇళ్ల స్థలాలు ప్రజలు నివసించుటకు అనుకూలంగా లేవని, క్వారీలలో కేటాయించి పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా చోట్ల ఇంతవరకు పనులు కూడా ప్రారంభించకుండా కాలయాపన చేస్తోందని, ఈ విషయం పై పేదలకు న్యాయం జరిగే వరకూ జనసేన పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ తో పాటు మండల నాయకులు సూర్య, రమణ, రఘు, సురేష్, మధు, గణేష్, జగదీష్, చిన్నం నాయుడు, బాలకృష్ణ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022






## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, పట్టణంలో 1 వ వార్డు మిలటరీ కాలనీలో శుక్రువారం నాడు అగ్ని ప్రమాదనికి గురి అయిన వట్టి పులుసు చరణ్ సింగ్ ఇల్లుని పరిశీలించి బొలిశెట్టి శ్రీనివాస్ వారి కుటుంబానికి జనసేన పార్టీ తరుపున అండగా ఉంటామని చెప్పి తక్షణ సాయం కింద 20,000 అందజేశారు. అనంతరం ఆ ఇంటిని పునర్నిర్మాణం కోసం సహకరిస్తామని బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన పార్టీ తరఫున భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తాడేపల్లిగూడెం పట్టణ, రూరల్, పెంటపాడు మండల నాయకులు జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్

* సెంటు భూమి పథకంలో 0 మార్కులు కొట్టేసిన స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్.
* వెలగలేరులో కేటాయించిన ప్లాట్లు పోలవరం బుడమేరు ముంపు గురయ్యే ప్రాంతం
* ఇళ్ల నిర్మాణ పథకం వైసిపి రాష్ట్ర ప్రభుత్వ పథకం కాదు ఇది పి.ఎం.ఏ.వై కేంద్ర ప్రభుత్వ పథకమే.
* టిడ్కో ఇళ్ళు ఎప్పటికి పూర్తి చేస్తారు ?
* విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కేటాయించిన 10468 ఇళ్లకు గాను కేవలం 74 ఇల్లు మాత్రమే ఈ సంవత్సరం చివరికి పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్న గొప్ప ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కు మార్కులు సున్నా అనడంలో సందేహం ఏమన్నా ఉందా?



శతఘ్ని న్యూస్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లు, జగనన్న మోసం సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సర్కిల్ 1 కార్యాలయంలో జోనల్ కమిషనర్ సుధాకర్ ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్న పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్. అనంతరం మహేష్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గానికి సెంటు భూమి పథకం కింద కేటాయించిన ఇల్లు 10468, ఇప్పటివరకు లబ్ధిదారులకు చూపించిన ప్లాట్లు 2083, లబ్ధిదారులకు చూపించని కేటాయించని ప్లాట్లు 8385. డిసెంబర్. 31. 2022 నాటికి కేటాయించిన 2083 పట్టాలలో వెలగలేరులో 74 ఇల్లు మాత్రమే పూర్తి చేయించి లబ్ధిదారులకు అందజేయాలనే టార్గెట్ పెట్టుకున్నారని అధికారులు తెలియజేస్తున్నారని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కేటాయించిన 10468 ఇళ్లకు గాను కేవలం 74 ఇల్లు మాత్రమే ఈ సంవత్సరం చివరికి పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్న గొప్ప ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కు మార్కులు సున్నా అనడంలో సందేహం ఏమన్నా ఉందా?అని దండుకోవడం దాచుకోవడం అవినీతి మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజలకు కేటాయించిన టిడ్కో ఇళ్లను అందజేయడం మీద సెంటు భూమి పథకం కింద ప్లాట్లు చూపించడం పై ఏమాత్రం శ్రద్ధ లేదన్నారు. ఇటువంటి పనికిమాలిన ఎమ్మెల్యే పశ్చిమ నియోజకవర్గానికి అవసరం లేదన్నారు. టిడ్కో ఇళ్ళు ఎప్పటికీ పూర్తి చేస్తామో స్పష్టంగా తెలియజేయలేమని చెబుతున్నారని, ఇళ్ల నిర్మాణ పథకం వైసిపి రాష్ట్ర ప్రభుత్వ పథకం కాదని, ఇది పి.ఎం.ఏ.వై కేంద్ర ప్రభుత్వ పథకమేనని, లబ్ధిదారునికి 180000 రూపాయలు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని, 35000 డ్వాక్రా రుణం ద్వారా లబ్ధిదారునికి ఇప్పించి అక్కడినుంచి కాంట్రాక్టర్ కి మళ్లిస్తారని, 215000 కాంట్రాక్టర్ కి చెల్లిస్తే 4 పిల్లర్స్ తో ప్లాస్టింగ్ లేని గోడలతో స్లాబ్ వేసి అందజేస్తారని, ఇదంతా పేద ప్రజల రక్తాన్ని జలగన్న పీల్చే పథకం అని ఇది కేవలం కాంట్రాక్టర్ల కోసం వైఎస్సార్సీపీ ఎంపీ ఎమ్మెల్యే మంత్రులకు వేలకోట్లు దోచి పెట్టేందుకేనని ఈ పథకమని, పేదలందరికీ ఇళ్లు స్కీము పెద్ద స్కామని, భూములు కొనుగోలు చదును మార్కింగ్ మెటీరియల్ అమ్మకాలు అన్ని సిఎం జగన్మోహన్ రెడ్డికి లబ్ది చేకూర్చేవని, ఈ పథకం కింద ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయలను జగన్మోహన్ రెడ్డి దోచుకున్నారన్నారని, 7 లక్షల రూపాయల పైచిలుకు నిర్మాణవేయమయ్యే సెంటు భూమిలో 1,80,000 తో నిర్మాణం ఏ విధంగా చేస్తారని, అప్పులు తీర్చలేక రాబోయే 20 సంవత్సరాలు వరకు పేద సామాన్యుల ఈ సెంటు భూమి పథకంలో కూరుకుపోయి జీవితాలు వ్యర్థం చేసుకుంటారని, నిర్మాణానికి అదనంగా జగన్ ప్రభుత్వం సామాన్యుల వద్ద నుంచి విద్యుత్ వాటర్ కనెక్షన్లు కావాలంటే లబ్ధిదారు డబ్బులు అదనంగా చెల్లించాల్సిందేనని, ఇంటి నిర్మాణంతో వాటికి సంబంధం లేదని, ఇదంతా పచ్చి మోసం అన్నారు. గత రెండు రోజుల నుంచి విజయవాడ నగరానికి సంబంధించి టిడ్కో ఇల్లు జగనన్న కాలనీలను సందర్శించామని ఇందులో ఎన్నో అవినీతి వాస్తవాలు అధికార పార్టీ గురించి బహిర్గతం అయ్యాయని గత ప్రభుత్వ హయాంలో 70 నుంచి 90 శాతం పూర్తయిన జక్కంపూడిలోని టిడ్కో గృహ సముదాయం నేటికీ అందజేయలేదని లబ్ధిదారులందరినీ సెంటు భూమి పథకానికి మళ్ళించి టిడ్కో గృహాలను అమ్ముకొని వేల కోట్ల రూపాయల సంపాదించుకునే కుట్రని ఇందులో దాగుందని అదేవిధంగా వెలగలేరు లో ఇచ్చిన లేఅవుట్ ఒక పక్కన బుడమేరు మరొక పక్కన పోలవరం కాలవల మధ్య ఉందని ఇది ఎప్పుడైనా ముంపుకి గురయ్యే ప్రాంతమని ఇక్కడ మౌలిక వసతులు ఏ మాత్రం లేవని, ఈల్లప్రోలు ,వెదురు పావులూరు జగనన్న లేఔట్ లో ఇంతవరకు ప్రారంభం కాలేదని స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వేంపల్లి గౌరీ శంకర్, పొట్నూరి శ్రీనివాసరావు, కొరగంజి రమణ, షేక్ అమీర్ భాష లతోపాటు నాయకులు స్టాలిన్ శంకర్, వెన్నా శివ శంకర్, శ్రీదేవి, జగదీష్, పవన్ కళ్యాణ్, అధి, రాళ్లపూడి గోవింద్, చెవుల శ్రీనివాస్, పోతిన యుగంధర్, రేఖపల్లి శ్రీను, పుల్లారావు, పిళ్ళా శ్రీకాంత్ సాయి, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## విడివాడ ఆధ్వర్యంలో మూడవరోజు జగనన్న ఇల్లు – పేదలందరికీ కన్నీళ్లు







శతఘ్ని న్యూస్: తణుకు, జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు జగనన్న ఇల్లు పేదవారికి కన్నీళ్లు మరియు జగనన్న మోసం అనే కార్యక్రమంలో మూడవరోజు తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలం అర్జునుడు పాలెం గ్రామంలో తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో జగనన్న ఇల్లు పరిశీలించడం జరిగింది ఈ జగనన్న ఇళ్లకు సరైన రహదారి గానీ డ్రైనేజీ సదుపాయము గాని మంచినీరు సదుపాయం గానీ ఎలక్ట్రిసిటీ సదుపాయం గాని లేవని లబ్ధిదారులు విడువాడ రామచంద్రరావు దగ్గర వాపోయారు మరియు తూర్పు విప్పర్రు కేకుముందువల్లి గ్రామాల్లోని జగనన్న ఇల్లులు సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కట్నం కట్నం విశాలి అర్జునుడు పాలెం సర్పంచ్ పోతుల గంగాధర్ తూర్పు విప్పర్రు సర్పంచ్ తమ్మిశెట్టి సత్యనారాయణ ఎంపీటీసీ నరసింహమూర్తి కే, కుముదువల్లి ఎంపీటీసీ పిండి గోవింద్, ఇరగవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ఆకేటి కాశీ, తణుకు మండలం అధ్యక్షులు చిక్కాల వేణు, తణుకు మండలం ఉపాధ్యక్షురాలు తెలగరెడ్డి లక్ష్మి, తణుకు టౌన్ యూత్ ప్రెసిడెంట్ తులసీరామ్ మరియు పంతం నానాజీ, కేశవ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022





## నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జగనన్న ఇల్లు – పేదలందరికీ కన్నీళ్లు



శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జగనన్న మోసం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో... ఆత్మకూరు పట్టణ సమీపంలోని జగనన్న కాలనీలను మరియు మున్సిపాలిటీ పరిధిలోని జాలయ్య నగరం సమీపంలోని టిట్కో గృహ సముదాయాలను సందర్శించడం జరిగింది. జగనన్న కాలనీలలో 1936 ఇళ్ళకు గాను, కేవలం134 మాత్రమే పూర్తయ్యాయి. టిడ్కో గృహాలు పూర్తయి మూడు సంవత్సరముల కాలం గడిచినప్పటికీ నేటి వరకు పూర్తిగా గృహాలను లబ్ధిదారులకు కేటాయించడం జరగలేదు. మిగిలిన గృహాలను కూడా లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని మరియు తాగునీటి సౌకర్యం, వీధిలైట్లు వంటి కనీస వసతులను కల్పించాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. 1936 కాలనీలకు గాను కేవలం134 మాత్రమే పూర్తయ్యాయి అంటే నిరుపేదలకు మీరు ఇస్తున్న ఇళ్ళు ఇంకా ఎన్ని సంవత్సరాలకు పూర్తి చేసి ఇస్తారు? స్పష్టంగా లబ్ధిదారులకు చెప్పవలసిందిగా జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వంశీ, చంద్ర, నాగరాజు, తిరుమల, భాను, పవన్, అనిల్, మదన్, హజరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ళు-పేదలందరి కన్నీళ్లు

శతఘ్ని న్యూస్: గుంటూరు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జగనన్న ఇళ్ళు-పేదలందరి కన్నీళ్లు అనే పేరుతో #JaganannaMosam అనే టాగ్ తో డిజిటల్ కాంపెయిన్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్ళు, జగనన్న ఇళ్ళు గురించి రాష్ట ప్రజలకు తెలియ జేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు కొర్రపాటి నాగేశ్వరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి చట్టాల త్రినాధ్ సోమవారం ప్రత్తిపాడు మండలం వంగిపురం నుండి వల్లూరు వెళ్లే దారిలో ఉన్న జగనన్న కాలనీని సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జగనన్న ఇళ్ల పేరుతో పేద ప్రజల్ని మోసం చేస్తున్నారు అని అన్నారు. అలాగే ఈరోజు జగనన్న కాలనీల పేరుతో రాష్ట్రంలో దోపిడీ చేశారు అని ఇక్కడ అవినీతి తప్ప అభివృద్ధి లేదు అని ఆరోపించారు.





## నిడదవోలు మండల కమిటీ సమావేశం

శతఘ్ని న్యూస్: నిడదవోలు నియోజకవర్గం, నిడదవోలు మండలంలో క్రొత్తగా నియమించిన నిడదవోలు మండలకమిటితో పార్టీ ప్రణాళికల కోసం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలిరెడ్డి వెంకటరత్నం మాట్లాడుతు మనమందరం గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు త్వరలో ఏర్పాటు చేద్దాం అని,దానికి కలిసి పనిచేద్దాం అని మాట్లాడారు. దానితో పాటు క్రొత్తగా నియమితమైన మండల కమిటీకి పోలిరెడ్డి వెంకటరత్నం, రంగా రమేష్ చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారమేష్, ఇంద్రగౌడ్, మేడా పూర్ణ, కర్రీ వినోద్, షేక్ రఫీ, షబ్బీర్, రాజా, కస్తూరి సుబ్బారావు, వద్దిరెడ్డి రాజు జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ యామన కాశి, యడ్లపల్లి సత్తిబాబు మండల కమిటీ సభ్యులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## మీడియా సోదరులకు సంఘీభావం తెలిపిన శేషుబాబు



శతఘ్ని న్యూస్: అవనిగడ్డ, సభ్య సమాజం తలదించుకునే విధంగా మన శాసన సభ్యులు, షాడో శాసన సభ్యులు మాట్లాడినట్లు మా దృష్టికి వచ్చింది. అది కూడా స్థానికంగా ఉన్నటువంటి మీడియా సోదరుడి మీద మహిళలు వినకూడనటువంటి బూతులు తిడుతూ కొట్టటానికి మీదకు వెళ్లినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఆ తిట్టిన వారికి తగినంత జ్ఞానం కలిగించాలని ఆ లంకమ్మ తల్లిని జనసేన పార్టీ తరుపున వేడుకుంటున్నాము. అలాగే ఈ నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు జనసేన పార్టీ తరుపున పూర్తి సంఘీభావం తెలుపుతున్నాము. ఒక సామాన్యునికి ఏదయినా నష్టం జరిగితే వారి తరుపున ఏ విధంగా అయితే పోరాడతామో అదే విధంగా ఏ జర్నలిస్టుకు అన్యాయం జరిగినా మీతో పాటు ఉండి పోరాడటానికి నియోజకవర్గ జనసేన పార్టీ సిద్ధంగా ఉంటుంది అని తెలియ పరుస్తూ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నాము. ఈ విషయంలో మీ సాక్షి మీడియా సోదరులకు ఏదయినా నష్టం జరిగినా కూడా జనసేన పార్టీ తరుపున మేము మద్దతుగా ఉంటామని తెలియచేస్తున్నాము.

## ప్రతీ ఒక్క వైఎస్ఆర్సీపీ శాసనసభ్యుడు నోరు అదుపులో పెట్టుకోవాలి



- వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలకు కౌంటర్ ఇచ్చిన జనసేన నాయకులు
- కొండకరకాం జగనన్న ఇళ్లు, కొండవెలగాడ టిటోక్ఇళ్లు జనసేన నాయకులు సందర్శన
- నాణ్యత లేని, గొయ్యిలు తీయకుండానే జగనన్న పునాదులు
- లోపంకోసం నిలదీసిన జనసేన నాయకులపై హౌసింగ్ ఏఈ, సచివాలయం సిబ్బంది మాటలదాడి

శతఘ్ని న్యూస్: విజయనగరం, 12,13,14 తేదీల్లో ఈ జగనన్న ఇళ్లల్లో మోసాలను ప్రజలకు తెలియజేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మూడో రోజైన సోమవారం ఉదయం జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజయనగరం నియోజకవర్గంలో కొండ వెలగాడలో ఉన్న టిడ్కో ఇళ్ళు, కొండకరకాంలో జగనన్న లేఅవుట్ ను జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు,జమ్ము ఆదినారాయణ, రౌతు సతీష్, లాలిశెట్టి రవితేజ, ఏర్నాగుల చక్రవర్తి, పొట్నూరు చందు, పిడుగు సతీష్, త్యాడ రామకృష్ణారావు (బాలు), వీర మహిళల గంట్లాన పుష్పకుమారి, పాల్గొని నిరసన తెలిపారు. అనంతరం గోయ్యిలు తీయకుండా, నాణ్యత లేకుండా తీస్తున్న జగనన్న పునాదులను చూసి అవాక్కయ్యి, ఏంటండీ ఈ ఘోరం అనిఅడుగుగా వెంటనే హౌసింగ్ ఎ.ఈ, సచివాలయం సిబ్బంది జనసేన నాయకులపై విరుచుకుపడ్డారు. చివరకు వారిచ్చిన లక్షా ఎనభై వేలకు ఎలా కట్టమంటారు అని ఆఖరకు ప్రభుత్వ అధికారులు, నాయకులు ఏలాచెబితే అలా చేయాలని ఒప్పుకున్నారు. ఈ సందర్బంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆదివారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన అనంతరం స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామితో పాటు, సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర,పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్ రావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జెడ్.పి చైర్ పర్సన్ చిన్న శ్రీను, ఎమ్మెల్సీ సురేష్ బాబు పవన్ కళ్యాణ్ పై అవగాహన రాహిత్యంతో, పవన్ జన ప్రభంజనాన్ని తట్టుకోలేక, వైఎస్సార్సీపీ జగనన్న ఇళ్ళల్లో జరిగిన కుంభకోణాన్ని బయట పెట్టేసరికి కుక్కల్లా మోరిగారని, ఈ మోరిగిన ఎమ్మెల్యేలకు, వైఎస్ఆర్సీపీ నాయకులకు ఒక్కటే చెబుతున్నాం. జిల్లా మొత్తం 55,5523 జగనన్న ఇల్లులు మంజూరుకాగా,నిర్మాణం చేపట్టిన 51,119 కి ఇప్పటికీ కట్టిన ఇళ్ళులు కేవలం 3,647 ఇల్లులు మాత్రమే అని,మిగతా సుమారు 48వేల ఇల్లులు ఎన్ని సంవత్సరాలకు ప్రజలకు అందించ గలరని ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చిన లక్షలకోట్లు ఏచేసారని, జగనన్న కాలనీల్లో కొలాయిలు, రోడ్లు, కాలువలు, బ్రిక్, కార్మికుల కాంట్రాక్టర్లు, ఎవరెవరిని పెట్టారో పేర్లతో సహా బయట పెట్టగలరా అని వైసిపి నాయకులపై దుయ్యపట్టారు. సినిమా టిక్కెట్లు అమ్ముకొని ఎలా నాయకులు అయ్యారో, సారా వ్యాపారాలు, భూకబ్జాలు, దందాలు, బినామీ కాంట్రాక్టర్లు పెట్టుకొని ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో జనసేన త్వరలో ప్రజలందరికి తెలిసేలా జనసేన పోరాటం చేస్తుందని వైసిపి నాయకులకు హెచ్చరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ జగనన్న ఇళ్లపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని అన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022





## జగనన్న ఇల్లు – పేదలందరికీ కన్నీళ్లు జనసేన సామాజిక పరిశీలన



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, మార్కాపురం నియోజకవర్గం నందు జనసేన అధినేత పవన్ కళ్Yఆణ్ పిలుపుమేరకు నవంబర్ 12,13,14తేదీల్లో ఈ జగనన్న ఇళ్లల్లో మోసాలను ప్రజలకు తెలియజేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మూడో రోజైన సోమవారం ఉదయం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం పరిసర గ్రామ ప్రాంతాల్లో టిడ్కో ఇల్లు మరియు జగనన్న ఇల్లు పరిశీలించిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాధ్. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.







## రాజోలు జనసేన వీరమహిళల వినూత్న నిరసన



శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు జగనన్న ఇల్లు ప్రజలందరికీకన్నీళ్లుఅనేకార్యక్రమంలో భాగంగా #ఝగనన్నంఒసం లో సఖినేటిపల్లి మండలం, కేశవదాసు పాలెం గ్రామంలో మోకాలు లోతులో ఉన్న జగనన్న కాలనీని రాజోలు నియోజకవర్గం జనసేన వీర మహిళలు పర్యటించి వినూత్న రీతిలో నిరసన తెలియజేస్తూ జగనన్న ఇల్లు ఈ కాలనీలో కడితే ఈ విధంగా ఉంటుందని యావత్ ప్రపంచానికి తెలియజేస్తున్న జనసేన వీర మహిళలు గ్రామ సర్పంచ్ మేడిది సరోజ భరత్, ఎంపీటీసీ ఉండపల్లి సాయి కుమారి అంజి, మలికిపురం ఎంపీటీసీ జక్కంపూడి శ్రీదేవి శ్రీనివాస్, జడ్పిటిసి అభ్యర్థి తాడి లలితా మోహన్ కుమార్, ఎంపీటీసీ అభ్యర్థిని రావి అంజిలాదేవి, బల్ల ప్రశాంతి, రుద్ర కుమారి, మాచినీడి మల్లీశ్వరి, బి.విజయ, టీ. విజయ, ఏ.నాగలక్ష్మి, ఏ.సత్యవతి జనసేన వీర మహిళలు కాలనీలో లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు జనసేన ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, బాలల దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆదేశాల మేరకు చేజర్ల మండలంలోని నడిగడ్డ అగ్రహారం ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చేజర్ల మండల జనసేన పార్టీ ఇంచార్జ్ బండి అనిల్ రాయల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాలని, విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కనకం హరీష్, అభిలాష రాయల్, శివాజీ, ఆదర్శ్ రాయల్, శశివర్ధన్ నాయుడు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన



శతఘ్ని న్యూస్: తాడిపత్రి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న ఇళ్లు పేదలందరికీ కనీళ్లు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో 2 రోజుల నుంచి టిడ్కో ఇళ్లు, మరియు జగనన్న కాలనీలో పర్యటించి ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా, స్థానిక మీడియా ద్వారా సమాచారం ఇచ్చామని ఇందులో భాగంగా 14వ తేదీన సోషల్ ఆడిట్ ని తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలో మరియు పెద్దవడుగురు మండల కార్యాలయంలో అర్జీలు ఇచ్చి టిడ్కో ఇళ్లు మరియు జగనన్న కాలనీలకు సంబంధించి ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు, లబ్ధిదారుల ఎంపికకు అనుసరించిన విధివిధానాలు ఏంటని వాటి వివరాలూ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కిరణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు హర్షద్అయుబ్, ప్రధాన కార్యదర్శి కొండాశివ, రసూల్, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022





## జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్.. మామిడి తోరణాలతో గుంతకల్ జనసేన నిరసన



శతఘ్ని న్యూస్: గుంతకల్: 2022 జూన్ కల్లా ఇల్లు లేని 18 లక్షల 62 వేలు నిరుపేదలకు ప్రతి లబ్ధిదారులకు ఇల్లు కట్టి మామిడి తోరణాలతో, అరటి పిలకలతో దేవుని పటంతో గృహప్రవేశం చేయిస్తానన్న ముఖ్యమంత్రి కనీసం లక్ష కూడా పూర్తి చేయలేని ముఖ్యమంత్రి సోమవారం అదే మామిడాకులతో సచివాలయాల దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు. అనంతపురం జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ, సచివాలయం సిబ్బంది గారితో మాట్లాడటం జరిగింది. ఎంతమంది లబ్ధిదారులు ఇల్లు పూర్తి అయ్యింది ఎంతమంది ఇళ్లకు మామిడాకులు కట్టారు. ఇంకా ఎంతమందికి పెండింగ్లో ఉన్నాయి. మొత్తం వివరణ రేపటికల్లా ఇవ్వాలని సచివాలయం సిబ్బందితో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంతకల్ పట్టణ అధ్యక్షులు బండి శేఖర్, కార్య నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, చిరంజీవి యువత అధ్యక్షులు పాండు కుమార్, మరియు వీర మహిళలు బండి చంద్రకళ, ఈరమ్మ, లక్ష్మీదేవి, పల్లవి, క్రియాశీలక సభ్యులు పామయ్య, రామకృష్ణ, మంజు, ఎం వెంకటేష్, సత్తి, చికెన్ మధు, లారెన్స్, మహేష్, రమేష్ రాజ్, మొదలగున్నవారు పాల్గొనడం జరిగింది.

## అవినీతి పుత్రుడు భూ కబ్జాదారులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి




* రాప్తాడు నియోజకవర్గంలోని ఆలమూరు గ్రామంలోని జగనన్న కాలనీని మీ అడ్డగోలు సంపాదనకు ప్రతీకగా మార్చుకున్నారు.
* జగనన్న కాలనీల పేరుతో ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తున్నారు.
* ఆలమురు కాలనీలో 5,315 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి 4,834 ఇల్లు పూర్తి దశలో ఉన్నాయని అంటున్నావ్ అక్కడ మేము ప్రత్యక్షంగా పరిశీలించగా 5వందల ఇల్లు కూడా పూర్తి కాలేదు.
* ఎకరా 5 లక్షల విలువ చేయని భూమికి కూడా 20 లక్షలు వెచ్చించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు.
* తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి నీకులేదు.
* అంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి,రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆలమూరు జగనన్న కాలనీని అవినీతికి నిలయంగా మలచుకొని అవినితిసొమ్ము నికుసగం నాకు సంగం అనేవిధంగా వ్యవహరిస్తూ పేదప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు.
* జగనన్న కాలనీలను వైసిపి ప్రజాప్రతినిధులు ఏటీఎం కార్డులు లాగా ఉపయోగించుకుంటున్నారు.
* మంత్రి ఉషశ్రీ చరణ్ మీ జగన్ రెడ్డి నిర్మిస్తున్నది జగనన్న కాలనీలు ఊర్లకు ఊర్లు కాదు పేదల పాలిట యమపాషాలు.

రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత

శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన పార్టీ మహిళా కార్యాలయం అనంతపురం నందు రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత మీడియాతో మాట్లాడుతూ గత మూడు రోజులుగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ 12, 13, 14 తేదీలలో జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు అనే సామాజిక పరిశీలన కార్యక్రమానికి పిలుపునిచ్చి జగనన్న కాలనీల పేరుట వైసీపీ ప్రభుత్వం అవినీతిని ప్రపంచానికి తెలియజెప్పేల రాష్ట్రం మొత్తం ఒక ఉద్యమంలా చేయాలని సూచించారు. అయితే పవన్ కళ్యాణ్ గారి పిలుపు ఇచ్చిన తర్వాత రాప్తాడు నియోజకవర్గం అవినీతి ఎమ్మెల్యే తోపిదుర్తి ప్రకాష్ రెడ్డి పవన్ కళ్యాణ్ కి చాలెంజ్ చేస్తూ వచ్చి తన నియోజకవర్గంలోని ఆలమూరు గ్రామం వద్ద జగనన్న కాలనీ పరిశీలించమన్నాడని ఆయన చాలెంజ్ ఆయన అవినీతిని ఎండగట్టడానికి 12వ తేది స్వయంగా మేమే ఆలమూరు కాలనీని పరిశీలించడం జరిగిందని ప్రకాష్ రెడ్డి చెప్పిన మాటలకు ఇక్కడ జరుగుతున్న పనులకు ఏమాత్రం పొంతనలేదని ఆయన 125 ఎకరాలలో 5,135 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇప్పటికీ 4,835 ఇల్లు పూర్తి దశలో ఉన్నాయని చెప్పారు కానీ అక్కడ ఎకరా 5 లక్షలు విలువ చేసే భూమికి 20 లక్షలు చెల్లించి 187 ఎకరాల భూమిని కాలనీకి తీసుకొని తీరా 125 ఎకరాలలోనే ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి మిగిలిన 62 ఎకరాలు ప్రకాశ్ రెడ్డి తన బినామీలకు బదిలీ చేసి అక్కడ ఇప్పటివరకు కేవలం 500 ఇల్లు మాత్రమే నిర్మాలంలో ఉన్నాయని తెలియజేస్తున్నామని అదేవిధంగా ప్రకృతి వనరులను వైసీపీ ప్రభుత్వం ద్వంశం చేస్తూ కాలనీ పేరుతో కొండను తవ్వి ఎర్ర మట్టిని సైతం అమ్ముకుంటూ అవినీతికి పాల్పడుతున్నారు, ఇక అక్కడ మౌలిక సౌకర్యాలైన రోడ్డుకానీ, విద్యుత్తుగానే, నీటి సరఫరా గాని ఏమాత్రం లేవు ఇక ప్రకాశ్ రెడ్డి ఆలమూరు కాలనీలో పార్కులు కడతా, గుళ్ళు కడతా అంటున్నాడని ముందు పేదప్రజల ఇల్లులు కట్టమని మేము అడుగుతున్నాము. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పవన్ కళ్యాణ్ నీ విమర్శించే ముందు నీ గత అవినీతి చరిత్ర గుర్తు చేసుకో. మంత్రి ఉషశ్రీ చరణ్ జగన్ రెడ్డి కడుతున్నది ఊర్లకు ఊర్లు కాదు మీ అవినీతి సొమ్మును పెంచుకునేందుకు జగనన్న కాలనీలు ఒక ఏటీఎంలు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గతంలో నిర్మించిన దాదాపు 80 శాతం పూర్తి అయిన టిడ్కో ఇళ్లను జగన్ రెడ్డి కక్షపూరిత చర్యలతో లబ్ధిదారులకు అందివ్వకుండా జగనన్న కాలనీల పేరుతో మరో తుగ్లక్ లాగా వ్యవహరిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పసుపులేటి పద్మావతి జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, రూరల్ కన్వీనర్ గంటా రామాంజనేయులు, వీరమహిలలు కాశెట్టి సావిత్రి, శైలజ, కుల్లయమ్మ, దర్భీ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జగనన్న కాలనీలలో క్షేత్రస్థాయిలో జరిగిన పనితీరుకు సచివాలయ సిబ్బంది చూపే లెక్కలకు ఏమాత్రం పొంతన లేదు




శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు, రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో 12, 13, 14 తేదీలలో నిర్వహించిన జగనన్న ఇల్లు–పేదలందరికీ కన్నీళ్లు అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు శ్రీమతి పెండ్యాల శ్రీలత 14వ తేది మూడవ రోజు సోషల్ ఆడిట్లో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గం నారాయణపురం పంచాయతీలోని 1,2 వ సచివాలయాలకి వెళ్లి సదరు గ్రామంలో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు, ఎంపిక అనుసరించిన విధానాలు ఏమిటి, ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎంత మేరకు బిల్లులు మంజూరు చేశారు. వంటి విషయాలను సచివాలయ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు శ్రీమతి పసుపులేటి పద్మావతి, అనంతపురం జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు, నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, అనంతపురం రూరల్ కన్వీనర్ గంటా రామాంజనేయులు, వీరమహిళలు శ్రీమతి శైలజ, శ్రీమతి కుళ్ళయమ్మ, శ్రీమతి దార్భి, శ్రీమతి అనసూయ, శ్రీమతి యమున నాయకులు పాముురాయి వెంకటేష్, గణేష్, పూజారి పవన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022





## మైలవరం జనసేన ఆధ్వర్యంలో "జగనన్న మోసం" డిజిటల్ క్యాంపెయిన్



శతఘ్ని న్యూస్: మైలవరం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు ఈ నెల 12,13,14 తేదీలలో రాష్ట్రం మొత్తం జరిగే జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ రెడ్డిగూడెం మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు ఆధ్వర్యంలో స్థానిక రెడ్డిగూడెంలో జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం పంచాయితీ ప్రజలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను సందర్శించి ఆ ఇళ్ల స్థలాల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల నాయకులు పాములపాటి సుందరరామిరెడ్డి మరియు, చాపలమడుగు కాంతారావు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రచారంలో వైసీపీ వాళ్ళు నవ రత్నాలలో ఒకటైన జగనన్న ఇళ్లు పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి వాటిలో ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. కానీ వైసీపీ ప్రభుత్వం స్థాపించి మూడున్నారేళ్లు గడుస్తున్న ఇప్పటివరకు రాష్ట్రం మొత్తంలో కనీసం పది శాతం కూడా ఇళ్లు పూర్తికాలేదని అంతే కాకుండా ముందు ఇళ్ళస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామన్నారు. తరువాత ఇళ్ల స్థలం ఇచ్చాము మీరే ఇళ్ళు కట్టుకోండి మేము బిల్లు ఇస్తాము అన్నారు. ఇప్పుడైతే మీరు ఇళ్లు మొదలు పెట్టకపోతే స్థలం వేరేవాళ్లకు ఇచ్చేస్తామని వాలంటీర్లు బెదిరిస్తున్నారని తెలిపారు. ఇంకా చెప్పాల్సి వస్తే రెడ్డిగూడెం మండలం మొత్తంలో ఏ గ్రామంలో కూడా జగనన్న కాలనీల్లో పనులు మొదలుపెట్టలేదు ఒక్క పెట్టిన పాపాన కూడా పోలేదు అన్నారు. దీనికి కారణం మైలవరం నియోజకవర్గ యం.యల్.ఏ వసంత వసంత కృష్ణప్రసాద్ రెడ్డిగూడెం మండలం మీద కక్షకట్టారాని కక్ష కట్టకపోతే నియోజకవర్గం లోని మిగతా నాలుగు మండలాలలో ఎంతో కొంత పనులు జరుగుతున్నాయి కేవలం రెడ్డిగూడెం మండలం లోనే ఎలాంటి పనులు మొదలు కాలేదని దీనికి వసంత కృష్ణప్రసాదేనని అన్నారు. నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ ఇచ్చిన రెడ్డిగూడెం మండలం ప్రజలు ఏం పాపం చేశారని ఇలా కక్షసాదిస్తున్నారని దీనికి సమాధానం చెప్పలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూనపరాజుపర్వ,ఓబుళాపురం గ్రామాలలో ఇచ్చిన ఇళ్ల ప్లాట్లను సందర్శించారు. ఎక్కడ కూడా ప్రజలకు ఇళ్ల స్థలాలు ఊరికి దగ్గర ఇవ్వలేదని ఊరికి దూరంగా గత్తల్లో పుట్లల్లో ఇచ్చారు. రెడ్సిగూడెం పంచాయితీ ప్రజలకైతే మరీ దారుణమని ఊరికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఇచ్చారు. ఇంత దూరం వచ్చి ప్రజలు ఎలావుంటారని ప్రశ్నించారు. మేము కోరుకున్నా, మా పార్టీ నాయకులు కోరుకున్నా, మా అధినాయకుడు పవన్ కళ్యాణ్ కోరుకున్నా అది ప్రజలకు మంచి జరగడమే అన్నారు. ఇష్టం వచ్చినట్లు ఎన్నికల్లో హామీలిచ్చి ఇప్పుడు అవి నెరవేర్చకుండా ఉండడం సరికాదని వెంటనే కాలనీలలో నిర్మాణ పనులు మెదలుపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొల్లిపోగు చంటి, కమిటీ సభ్యులు రామ్ ప్రసాద్, దుర్గాప్రసాద్, గంగాదర్, క్రాంతిబాబు, అనంత్ కుమార్, గోపి, సాంబశివరావు, రమేష్, సుభాని, రామకృష్ణ, శివ మరియు జనసైనికులు శుభాస్, సురేష్, ప్రవీణ్, అశోక్, సునీల్, భరత్, రాము, వేణు తదితరులు పాల్గొన్నారు.



## మదనపల్లి జనసేన ఆధ్వర్యంలో జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్

శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గం, అన్నమయ్య జిల్లా, మదనపల్లి రూరల్ మండలం కోళ్ల బైలు పంచాయతీలోని జగనన్న కాలనీలో రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో కాలనీ ఇళ్ళని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ చేనేత విభాగం అడపా సురేంద్ర, మదనపల్లి రూరల్ మండలం అధ్యక్షుడు గ్రానైట్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఐటీ వింగ్ జగదీష్, అర్జున, నరసింహ, రమేష్, సంజీవ, కిరణ్ కుమార్ రెడ్డి, అన్వేష్, పవన్, వీర మహిళలు, టైగర్ పద్దు, రెడ్డమ్మ పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో యాడికి జనసేన సామాజిక పరిశీలన



శతఘ్ని న్యూస్: తాడిపత్రి: జగనన్న ఇల్లు – పేదలందరికీ కన్నీళ్లు #JaganannaMosam 3 వ రోజు కార్యక్రమంలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గం, యాడికి మండలంలోని జగనన్న కాలనీలో జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న తాడిపత్రి పట్టణ కమిటీ.

## వజ్రకరూరు జనసేన ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన



శతఘ్ని న్యూస్: ఉరవకొండ: జగనన్న కాలనీలలో క్షేత్రస్థాయిలో జరిగిన పనితీరుకు సచివాలయ సిబ్బంది చూపే లెక్కలకు ఏమాత్రం పొంతన యే మాత్రం లేదని వజ్రకరూరు మండల అధ్యక్షుడు కేశవ్ అచ్చానాల పేర్కొన్నారు. వజ్రకరూరు మండలంలోని కొన్ని పంచాయతీలోని సచివాలయాలకి వెళ్లి సదరు గ్రామంలో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు, ఎంపిక అనుసరించిన విధానాలు ఏమిటి, ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎంత మేరకు బిల్లులు మంజూరు చేశారు వంటి విషయాలను సచివాలయ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కాని వారు చెప్పిన వాటికి అక్కడ ఉన్నవాటికి ఎటువంటి పొంతన లేదు అని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు హరిశంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శులు అంజినేయులు, గణేష్, సంయుక్త కార్యదర్శి జగదీష్ ఈతర మండల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెనుకొండ జనసేన ఆధ్వర్యంలో జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్

శతఘ్ని న్యూస్: పెనుకొండ నియోజకవర్గం, సత్యసాయి జిల్లా: జగనన్న ఇళ్ళు – పేదోళ్ళ కన్నీళ్ళు అనే సామాజిక పరిశీలన భాగంగా సోమవారం సోషల్ ఆడిట్ కార్యక్రమం నిర్వహించి. పెనుకొండ పట్నంలోని స్థానిక సచివాలయం మరియు ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి ది ఈ ని ప్రభుత్వం కట్టిస్తున్న ఇళ్ల పై సమాచారం కోరిన పెనుకొండ మండల కన్వీనర్ మహేష్ నిర్మిస్తున్న ఇళ్లు ఎంతవరకు పూర్తయినాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్లకు కనీస సౌకర్యాలు రోడ్లు, వాటర్ రిజర్వాయర్, కల్పించకుండా నిర్మిస్తున్నారు. ఇలా నిర్మిస్తే ప్రజలు ఎన్ని ఇబ్బందిలకు గురవుతారనే జ్ఞానం కూడా లేకపోతె ఎలా అంటూ స్థానిక ఎమ్మెల్యే శంకర్నారాయణపై అధికార పార్టీ నాయకులను నిలదీసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రాజేష్, మండల అధ్యక్షుడు మహేష్, నగర అధ్యక్షుడు లోకేష్, మండల ఉపాధ్యక్షులు సురేష్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మండలం సీనియర్ నాయకులు బంగారం, హరి నాయక్ యువ నాయకులు మల్లేష్, శ్రీనివాస్ నాయకులు సురేష్, అనిల్ కుమార్, రఫీక్, రాజు, రమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022





## జగనన్న ఇల్లు-పేదలందరికీ కన్నీళ్లు శింగనమల జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమం



శతఘ్ని న్యూస్: శింగనమల: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్ళు #JaganannaMosam కార్యక్రమంలో భాగంగా శింగనమల నియోజకవర్గంలో ఆరు మండలాలలో జగనన్న ఇల్లు కేటాయించిన స్థలాలను సందర్శించండం జరిగింది. ఈ కాలనీలు అన్ని జనావాసాలకు దూరంగా కొండ గుట్టల్లో, వంకలలో అధ్వానమైన స్థలాలు ముళ్ళ పొదలతో నిండి పోయినాయి. ఈ విధంగా జగనన్న ఇంటి పథకం ద్వారా పేద ప్రజలకు పెద్ద మోసం జరిగిందని ఈ మోసాన్ని రాష్ట్ర ప్రజలకు తెలిపే ఉద్దేశంతో మూడవ రోజూ కార్యక్రమంలో బాగంగా బుక్కరాయసముద్రం మండల కేంద్రములోనే సచివాలయం, మండల రెవన్యూ కార్యాలయం, ఎంపిడిఓ అధికారిని సంప్రదించి జగనన్న ఇళ్లు కేటాయింపు, ప్రస్తుత నిర్మాణ దశ సమాచారం ఇవ్వవలసినదిగా సింగనమల నియోజకవర్గం జనసేన పార్టీ తరపున కోరడం జరిగింది. అధికారులు కొన్నిరోజులు వ్యవది తీసుకొని వివరాలు ఇస్తాము అని తెలిపారు.

ఎప్పటికి అప్పుడు కంప్యూటర్ లలో ఉన్న సమాసారాన్ని ఇవ్వటానికి అధికార పార్టీ నాయకులకు భయపడి నిరాసక్తత తెలుపుతున్నారు. మోసమనేది ఎన్ని రోజులు దాచిన బయటకు రాక తప్పదు. పేద ప్రజలకు జరిగిన మోసాన్ని ప్రజలకు తెలిపి అవినీతి పార్టీ నాయకుల భరతం పట్టేందుకు జనసేన పార్టీ సిద్దంగా ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి సాకే మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి చొప్ప చంద్రశేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శి దేవరకొండ జయమ్మ, మండల కన్వనర్ జి. ఏర్రిస్వామి, జనసేన నాయకులు మన్నల పెద్దిరాజు, మునీంద్రా, తాహిర్, వంశీ, అవ్వరి రమేష్, భద్రంపల్లి శివ, హరిప్, షేక్ ఖాజా, కళ్యాణ్, సాయి జగదీష్, సదంఖాన్, షేక్ హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నఇల్లు – పేదలందరికీ కన్నీళ్లు సోషల్ ఆడిట్



శతఘ్ని న్యూస్: మడకశిర, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు వరుణ్ హిందూపూర్ ఇన్చార్జ్ ఉమేష్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో 12,13,14 తేదీలలో నిర్వహించిన జగనన్న ఇల్లు–పేదలందరికీ కన్నీళ్లు అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో 14వ తేది మూడవ రోజు సోషల్ ఆడిట్లో భాగంగా మడకశిర నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో హౌసింగ్ డిపార్ట్మెంట్ మున్సిపాలిటీ కార్యాలయం సచివాలయాలకి వెళ్లి ఎన్ని గృహాలు మంజూరు అయ్యాయి? ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు? ఎంపిక అనుసరించిన విధానాలు ఏమిటి? ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎంత మేరకు బిల్లులు మంజూరు చేశారు? వంటి విషయాలను సచివాలయ సిబ్బందిని ఉన్నత అధికారులను అడిగి వాళ్ళు చెప్పిన మాటలు ఎక్కడా పొంతన లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకశిర మండల అధ్యక్షుడు టి.ఏ శివాజీ, హనుమంతు, రాము, పవన్ కళ్యాణ్, హరి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జగనన్న కాలనీల మోసాన్ని ఎండ గట్టిన ఆముదాలవలస జనసైనికులు



శతఘ్ని న్యూస్: ఆముదాలవలస: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆముదాలవలస నియోజకవర్గంలోని బూర్జ మండలం అప్పల పేట పంచాయతీలో గిరిజన గ్రామం బూర్జ మన గూడు అనే గ్రామంలో ప్రభుత్వం అందజేసిన జగనన్న ఇల్లు స్థలాలను జనసేన పార్టీ బూర్జ మండల నాయకులు మజ్జి రాంబాబు, తోట అప్పలరాజు ఆధ్వర్యంలో ఆ గ్రామాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం లక్షలాది ఇళ్లను మంజూరు చేశామని ఇప్పటివరకు 50 శాతం ఇళ్లను పూర్తి చేసామని చెబుతూ పేదలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. చాలా చోట్ల ఇప్పటివరకు పనులు కూడా పూర్తిగా ప్రారంభం కాలేదని కానీ ప్రభుత్వం పూర్తి చేసినట్లు చెబుతున్నారని అన్నారు.. కానీ ఈ గిరిజన గ్రామంలో 10 శాతం ఇల్లును పూర్తి చేయలేదు అని ఆరోపించారు. వీరందరికీ న్యాయం జరిగేలా జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేత సాయికుమార్, సాంబ, మన్మధరావు అలాగే లబ్ధిదారులు కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

## స్వగ్రామాలకి దూరంగా కొండలపై జగనన్న ఇల్లు



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, వీరఘట్టం మండలం పరిధిలోని వివిధ గ్రామ పంచాయితీలలో జగన్ అన్న కాలనీల నిర్మాణానికి స్థల సేకరణ తీరును జనసేన నాయకులు వివరించడం జరిగింది. మత్స. పుండరీకం, జనసేన జాని, వావిలపల్లి నాగభూషన్ లు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జగనన్న ఇల్లు నిర్మాణం పై వీరఘట్టం మండలం పరిధిలో వివిధ గ్రామాలను మూడురోజులుగా సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మత్స. పుండరీకం మీడియాతో మాట్లాడుతూ ఊరి చివర ఉన్నాయి జగనన్న కాలనీలు – ప్రజలు కారుస్తున్నారు కన్నీళ్లు. తక్కువ ధర ఉన్న నాసిరకం భూములు ఉన్న రైతులు సంప్రదించి. వారికి మార్కెట్ రేట్ కి 3 రెట్లు ఇస్తాం అని ఆశ చూపి స్థలం తీసుకున్నారు, రైతు దగ్గర బలవంతంగా కమీషన్ వైస్సార్సీపీ నాయకులు తీసుకున్నారు. మట్టి తవ్వి అమ్మేసుకున్న గోతులు, స్మశానం పక్కన ఉన్న భూములు, వర్షం వచ్చిన, వరద వచ్చిన మునిగిపోయే ఏటు గట్టు భూములు సేకరణ చేసి గృహ స్థలాలు ఇచ్చారు. లబ్ధిదారులు ఎవరు నోరు ఎత్తకుండా. మూడేళ్ళ తర్వాత ఇవి మీరు అమ్ముకోవచ్చు అని చెల్లని హామీలు ఇచ్చారు ఇక్కడి వైస్సార్సీపీ నాయకులు.ఇల్లు నిర్మాణం చెయ్యకపోతే స్థలం వెనక్కి తీసుకుంటాం అని బెదిరింపులు చేస్తున్న వైస్సార్సీపీ నాయకులు, 180000 ప్రభుత్వం గృహ నిర్మాణం కి ఇస్తుంది, ప్రస్తుతం ఉన్న ఇంటి నిర్మాణం కి సంబంధించిన ముడిసరుకుల ధరలు ఆకాశమే హద్దుగా ఉన్నాయి. ఒక ఇంటి నిర్మాణం కి కనీసం 5 లక్షల నుండి 6 అవుతుంది. లబ్ధి దారులు పై పెను భారం పడుతుంది. గృహ నిర్మాణం కి ఇచ్చిన స్థలం ఉండాలి అంటే లబ్ధిదారులు అప్పులు పాలు అయ్యి ఇల్లు కట్టాలి. జనసేన జాని మాట్లాడుతూ కొన్ని కాలనీలలో మూడు లేదా నాలుగు అడుగులే రోడ్లు ఉన్నాయి, డ్రైనేజీలు లేవు. పంచేది ప్రభుత్వ భూమి కాదు. ప్రజల సొమ్ముతో కొన్న నాసిరకం మౌళిక వసతులు ఉన్న భూములు జగన్ అన్న ఇల్లు జనాలకి కన్నీళ్లు తప్ప మరేమిలేదు అని అన్నారు. వావిలపల్లి నాగభూషన్ మాట్లాడుతూ నిస్వార్ధ నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అటువంటి వ్యక్తి ని, జనం కోసం జనసేన పార్టీని స్థాపించారు. #జగనన్నమోసంతో సోషల్ మీడియా ద్వారా సమస్యలు తెలియజేసాము. తక్షణమే గృహ నిర్మాణాలు చేపట్టాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము.

## జనసేనలోకి చేరికలు

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట నియోజకవర్గం, కోటవురట్ల మండలం, పంధూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు గూడుపు చిరంజీవి, కడిగట్ల చిరంజీవి, చీకట్ల ప్రసాద్, కిర్రా రాము, వెలగా రామకృష్ణ జనసేన పార్టీకి ఆకర్షితులై గూడుపు రాజుబాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. వీరికి బుజ్జి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మీకు ఏ విధమైన సహాయం కావలసి వచ్చిన నిరంతరం అందుబాటులో ఉంటానని వారికి భరోసా కల్పించారు.










SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022


## 3వ రోజు జగనన్న ఇళ్ళు పేదల కన్నీళ్లు




శతఘ్ని న్యూస్: రాజానగరం, కోరుకొండ గ్రామ సచివాలయంలో కె.రమేష్ బాబు పంచాయతీ సెక్రటరీని కలిసిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శ గంటా స్వరూప దేవి. జగనన్న ఇళ్ళు పేదల కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ గ్రామం ఎన్ని ఎకరాల్లో ఎన్ని ఇళ్ల స్థలాలు ఎక్కడ కేటాయించారు అనే విషయాల మీద సమాచారము కోసం జనసేన పార్టీ తరుపున వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుకొండ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పోసిబాబు, కోరుకొండ మండల జనసేన పార్టీ నాయకులు చదువు నాగు, చదువు ముక్తేశ్వరావు, కొచ్చర్ల బాబి, తెలగంశెట్టి శివ, రాజానగరం మండలం జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ సుంకర బాబ్జి మేడిద వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కలవచర్ల గ్రామంలో జగనన్న ఇళ్ళు పేదల కన్నీళ్లు




శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, కలవచర్ల గ్రామ సచివాలయం జగనన్న ఇళ్ళు పేదల కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా రాజానగరం నియోజకవర్గం కలవచర్ల గ్రామములో ఊరికి బయట జనావాసానికి బాగా దూరంగా సుమారు 5క్మ్ ఊరికి బయట 11 ఎకరాల్లో రమారామి 465 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించామని చెప్పి ఎంపీటీసీ ఎలక్షన్స్ లో స్లిప్పులు ఇచ్చారు. అందులో 200 మందికి పైగా పట్టాలు కేటాయించలేదు. కొంతమందికి పట్టాలు ఇచ్చారు కానీ ఆ స్థలాన్ని ప్లాట్స్ కింద విడగొట్టకుండా ఉండటం వలన ఎవరి స్థలం ఎక్కడుందో తెలీని పరిస్థితి పైగా పట్టాలు వచ్చిన వాళ్ళు ఇళ్ళు కట్టుకోకపోతే పట్టాలు వెనక్కి తీసుకుంటాం అని బెదిరిస్తున్నారు. అనే విషయాలు మీద విసిటింగ్ కొచ్చిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ & ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా స్వరూప దేవి కలవచర్ల పంచాయతీ సెక్రెటరీతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలవచర్ల జనసేన పార్టీ నాయకులు చల్లా ప్రసాద్, అడ్డాల భగవాన్, సబ్బు గణేష్, మండేలా రామకృష్ణ, కోరుకొండ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పోసిబాబు, కోరుకొండ మండల జనసేన పార్టీ నాయకులు చదువు నాగు, చదువు ముక్తేశ్వరావు, కొచ్చర్ల బాబి, తెలగంశెట్టి శివ, రాజానగరం మండలం జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ సుంకర బాబ్జి, మెడిద వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ జనసేన ఆద్వర్యంలో 3వ రోజు టిడ్కో ఇళ్ల పరిశీలన




శతఘ్ని న్యూస్: ఉరవకొండ: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు, జిల్లా అధ్యక్షుల టి సి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు సుదన్ రెడ్డి ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో 12,13,14 తేదీలలో నిర్వహించిన జగనన్న ఇల్లు-పేదలందరికీ కన్నీళ్లు అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ 14వ తేది మూడవ రోజు సోషల్ ఆడిట్లో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలోని సచివాలయాలకి వెళ్లి సదరు గ్రామంలో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు, ఎంపిక అనుసరించిన విధానాలు ఏమిటి, ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎంత మేరకు బిల్లులు మంజూరు చేశారు వంటి విషయాలను సచివాలయ, హౌసింగ్ అధికారులను సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షలు చంద్రశేఖర్, నాయకులు దేవేంద్ర, రాజేష్, అబ్దుల్లా, మల్లికార్జున, వెంకీ, ప్రియతమ, మునికుమర్, బోగేష్, బూపేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా శిరిగినీడి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఆయనను వారి ఇంటి దగ్గర పి గన్నవరం నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ మేడిద శివకుమార్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయటం జరిగినదీ. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలు జరిపారు.




## గుంతకల్లు జనసేన ఆద్వర్యంలో 3వ రోజు టిడ్కో ఇళ్ల పరిశీలన



శతఘ్ని న్యూస్: గుంతకల్లు నియోజకవర్గం: జగనన్న ఇళ్ళు – పేదోళ్ళ కన్నీళ్ళు సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా సోమవారం సోషల్ ఆడిట్ కార్యక్రమం నిర్వహించి. సచివాలయం కార్యాలయానికి వెళ్లి ప్రభుత్వం కట్టిస్తున్న ఇళ్ల పై సమాచారం కోరిన అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్ నిర్మిస్తున్న ఇళ్లు ఎంతవరకు పూర్తయినాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్లకు కనీస సౌకర్యాలు రోడ్లు, వాటర్ రిజర్వాయర్, కల్పించకుండా ప్రధాన రహదారులకు 5అడుగుల దిగువన నిర్మిస్తున్నారు. ఇలా నిర్మిస్తున్న ఇళ్లు మరో ఇందిరమ్మ గృహాల మాదిరిగా డ్రైనేజ్ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందిలకు గురవుతారని ఎద్దేవా చేశారు. అలాగే కార్యక్రమంలో బోయ విరేష్, కార్యనిర్వహణ కమిటీ సభ్యుడు అమీర్ సోహిల్, హెన్రీ పాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో 3వ రోజు జగనన్న ఇళ్ళు పేదల కన్నీళ్లు




శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, గత మూడు రోజుల నుంచి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు రాష్ట్రంలో కోట్ల రూపాయల అవినీతి జగనన్న ఇళ్ళు పేదల కన్నీళ్లు జగనన్న మోసం అనేటువంటి కార్యక్రమాన్ని మూడవరోజు సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గం లోని వెంకటాచలం మండలంలో ఉన్నటువంటి జగనన్న ప్లాట్ లని పరిశీలించడం జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచల మండలంలో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన అధికార పార్టీ నాయకులు అనడానికి ఎన్నో నిదర్శనాలు మనం చూడొచ్చు అదేవిధంగా ఎర్రగుంట దగ్గర వేసిన ప్లాట్లు లక్షల్లో అమ్మకాలు జరిపినటువంటి పరిస్థితి అదే విధంగా సర్వేనెంబర్ 667/3 కనుపూరు బిట్-1 లో దేవాదాయ శాఖకు సంబంధించినటువంటి భూమిని పేదలకి అని చెప్పి 303 ప్లాట్ లని అక్కడ ఏసీ మిగిలినది చేతివాటం చేసుకునే విధంగా అక్కడ ప్లాట్లు వేయడం అదేవిధంగా ఈ భూమి కోర్టులో ఉండి రెవెన్యూ శాఖకి జిల్లా కలెక్టర్ గారికి కోర్టు నుంచి సమన్లు కూడా పంపించినారు మరి కోర్టులో పరిష్కారం కాకుండా ఉన్నటువంటి దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిలో పేదలకు ఇల్లు ఇస్తామని చెప్పి ప్లాట్ లేసి ఇల్లుని నిర్మించడం ఎంతవరకు సమంజసం అంటే పేదలకు ఇచ్చే ఇళ్లు మీరు ప్రభుత్వ భూమిలో ఇవ్వచ్చు లేదంటే ప్రైవేట్ భూమ్మీని కొనుగోలు చేసి వాళ్ళకి శాశ్వతంగా ఇళ్ళు నిర్మించవచ్చు మరి ఎందుకని దేవాదాయ శాఖ భూమి మీద మీ కన్నుపడింది అంటే కోట్ల రూపాయలు విలువ చేసేటువంటి భూమిని ముందు పేదలకు ఇచ్చి వెనక ఉన్న మిగిలిన భూమంతా కబ్జా చేయాలనేటువంటి ఆలోచనతో ఏమైనా ఉన్నారా ఇంత అవినీతి జరుగుతా ఉంటే ఈ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి మరి నిమ్మకు నీరెత్తినట్లు ఉండడానికి గల కారణాలేంది అంటే వీటన్నిటిలో కూడా మరి మంత్రి గారికి ఏమైనా భాగస్వామ్యం ఉందా అని మేము అడుగుతా ఉన్నాం దయచేసి ఇటువంటి అవినీతికి పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని చెప్పి మేము జనసేన పార్టీ నుంచి తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో శ్రీహరి, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022




## జగనన్న ఇల్లు-పేదలందరికీ కన్నీళ్లు జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమంలో వరికూటి

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం, ముండ్లమూరు మండలం, పెద ఉల్లగల్లు గ్రామ ప్రాంతాల్లో టిడ్కో ఇల్లు మరియు జగనన్న ఇల్లు పరిశీలించిన ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి మరియు దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు వరికూటి నాగరాజు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డి.ఈ.ఓ బద్దుల లక్ష్మయ్య, ఏ.పీ.జి.పి రిటైర్డ్ చీఫ్ మేనేజర్ కొల్లా హనుమంతరావు, షేక్ ఇర్షాద్, షేక్.బాషా, వరికూటి అనిల్, ఉప్పు సుబ్బు, గోగు శ్రీను, నీలిశెట్టి ప్రభు, నాగిశెట్టి అజయ్, గోగు రమేష్, నీలిశెట్టి ప్రసన్న, పాశం శ్రీను, మాదంశెట్టి సాయి మరియు వీర మహిళలు కాలువ లక్ష్మీ, మౌనిక తదితరులు పాల్గొనడం జరిగినది.









## ఎన్ని రాజు ఆధ్వర్యంలో జగనన్న ఇళ్లు – పేదలందరికీ కన్నీళ్లు

శతఘ్ని న్యూస్: రాజాం నియోజకవర్గం: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పిలుపు మేరకు పేదలు ఇల్లు జగనన్న మోసం కార్యక్రమంలో భాగంగా రాజాం నియోజకవర్గ, రేగిడిఆమదాలవలస మండలం, ఉంగరడ మెట్ట వద్ద మౌలిక వసతులు లేని ప్రాంతంలో పేదలకు ఇళ్ళు పట్టాలిచ్చి నిర్మాణం చేయాలని చేతకాని ప్రభుత్వానికీ బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఇకనైనా పేదల గృహాలు ప్రభుత్వమే కట్టించాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తూ. 3వ రోజు కార్యక్రమంలో రాజాం నియోజకవర్గ నాయకులు ఎన్ని రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## మంద నవీన్ ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన

శతఘ్ని న్యూస్: ఆచంట: జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్ జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు #JaganannaMosam కార్యక్రమంలో బాగంగా పెనుగొండ మండల కమిటీ మంద నవీన్ ఆద్వర్యంలో సోమవారం ములపర్రు పరిధిలోని సీతారామ చెరువు గ్రామంలో ఉన్న లేఔట్ లో సందర్శించడం జరిగింది. చిన్న స్థలం అంతా గేదలను మేపుకోవడానికి మరియు వాటి స్థావరాలు నిర్మించడానికి ఉన్నట్లుగా అక్కడ ఉండడం జరిగింది కనీసం ఆ లేఔట్లలో మౌలిక సదుపాయాల అనేవి ఏమీ లేవు మరియు అక్కడ కొంతమందికి ఇంకా ఇల్లు పట్టాలు ఇవ్వలేదని ఆరోపించడం జరిగింది కట్టుకుంటున్న రెండేళ్లు కూడా తమ సొంత ఖర్చులతో కట్టుకుంటున్నామని ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు సరిగా అందటం లేదని వారు ఆరోపించడం జరిగింది అలాగే మరియొక గ్రామం ములపర్రు పెద్దగరువు గ్రామంలో పర్యటించడం జరిగింది అలాగే అక్కడ అక్కడ కూడా ఇల్లు పట్టాలు ఇస్తామని పట్టకు 10000 తీసుకున్నారని అడుగుతుంటే సంవత్సరం కాలం ముగిస్తున్న ఇంకా వాటికి సమాధానం చెప్పట్లేదు అని చెప్పడం జరిగింది దాంతో మంద. నవీన్ గారు మాట్లాడుతూ ఇప్పటికైనా ఈ ప్రభుత్వం బూతు మాటలు ద్వారా కాకుండా చెప్పిన పని చెప్పినట్టుగా చేసి చూపించాలని అసలు ఈ ప్రభుత్వం ముందు నుంచి పబ్లిసిటీకి మాత్రమే పరిమితం అలా పని పనిచేస్తుందో తప్ప నిజానికి అక్కడ పనిలేని జరగట్లేదని ఆయన ఆరోపించడం జరిగింది ఈ కార్యక్రమంలో మలపర్రు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పందే .వెంకటేష్, పెనుగొండ మండల కమిటీ నాయకులు మంద నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు, దానయ్య , జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు తోట సురేంద్ర, జనసేన ఎంపీటీసీ మోకమట్ల కృష్ణకాంత్, దార్లంక మారుతి, మధు నడువుడి గ్రామ అద్యక్షుడు శీలం. బాబి భాస్కర్ మరియు జన సైనికులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.



## దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్



శతఘ్ని న్యూస్: ఆత్మకూరు: సంగం మండలం కోలగట్ల గ్రామం ఎస్సీ కాలనీ నందు వర్షాలు కారణంగా ఎస్సీ కాలనీ ప్రజలు నడిచే రహదారి వర్షం నీరుతో మరియు గుంతలు, బురద మయంతో ఏర్పడడం జరిగింది. కోలగట్ల రహదారి డ్రైనేజీ కాలువలు లేక డ్రైనేజీ నీళ్లు మరియు వర్షం నీరు రోడ్లమీద నిలవ ఉండడం వల్ల దోమల వలన విష జ్వరాలు గ్రామ ప్రజలకు సోకుతున్నాయి. ఇప్పటికైనా కోలగట్ల గ్రామం ఎస్సీ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారులు గుర్తించి. ఎస్సీ కాలనీ లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు నిర్మించాలని ఎంపీడీవో గారికి పై సమస్యల మీద జనసేన పార్టీ ఆధ్వర్యంలో కోలగట్ల ఎస్సీ కాలనీ గ్రామస్తులతో కలిసి సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగినది. లేనిపక్షంలో ఈ సమస్యలు తీర్చే దిశగా జనసేన పార్టీ పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంఘ మండల నాయకులు హజరత్, పనింద్ర, నవీన్, చిన్నయ్య, వెంకట రమణయ్య, వెంకటరమణయ్య, చిన్న పెంచలయ్య, రాజా తదితరులు పాల్గొన్నారు.

## తిప్పన దుర్యోధన రెడ్డి ఆద్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు.. శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని ఇచ్ఛాపురం మండలం, బాలకృష్ణ పురం గ్రామంలో ప్రభుత్వం అందచేసిన జగనన్న ఇళ్ల స్థలాలను జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిప్పన దుర్యోధన రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తిప్పన దుర్యోధన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలాది ఇళ్లను మంజూరు చేశామని, అందులో భాగంగా ఇప్పటివరకు దాదాపు 50 శాతం ఇళ్లను పూర్తిచేశామని చెబుతూ పేదలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. చాలాచోట్ల ఇప్పటివరకు పనులు కూడా పూర్తిగా ప్రారంభం కాలేదని కానీ ప్రభుత్వం పూర్తి చేసినట్లు చెబుతున్నారని అన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్నట్టు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇలాంటి దోపిడీ దొంగలకు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలియచేస్తున్నాను ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో జనసేన పార్టీ కి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో శ్యామ్, జోగారావు, దుర్యోధన ఏకంబర్, రాము తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 15 నవంబర్ 2022







# పంతం నానాజీ ఆధ్వర్యంలో 3వ రోజు జగనన్న ఇళ్ళు పేదల కన్నీళ్లు

శతఘ్ని న్యూస్:కాకినాడరూరల్:జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జగనన్న ఇళ్ళు పేదల కన్నీళ్లు గ్రామ సచివాలయాల్లో సోషల్ ఆడిట్ ని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 3వ రోజు సోమవారం కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామ అధ్యక్షులు గుమ్మడి వీరబాబు ఆధ్వర్యంలో గ్రామసచివాలయంలో సోషల్ ఆడిట్ ద్వారా జగనన్న ఇళ్ల లబ్ధిదారులు వివరాలు తెలియచేయాలనీ కోరుతూ వినతిపత్రాన్ని ఇచ్చే కార్యక్రమంలో పాల్గొని సచివాలయం అధికారికి అందించిన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గురజాల జనసేన ఆధ్వర్యంలో 3వ రోజు జగనన్న ఇళ్ళు పేదల కన్నీళ్లు

శతఘ్ని న్యూస్: గురజాల: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో 12, 13, 14 తేదీలలో తలపెట్టిన జగనన్న ఇళ్లు – జనాలకు కన్నీళ్లు అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం పిడుగురాళ్ల లోని టిడ్కో ఇళ్ల పరిశీలన మరియు జగనన్న మోసం డిజిటల్ క్యాంపెయిన్ కార్యక్రమంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న మోసం ప్రజలకు తెలిసేలా నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ.. నియోజవర్గంలో దాదాపు 70 జగనన్న కాలనీలు ఏర్పాటు చేస్తే వాటిలో కేవలం 4 మాత్రమే పనులు జరుగుతున్నాయని, వాటిలో కూడా వారి పార్టీ నాయకులకు మాత్రమే కట్టిస్తున్నారని, కులం చూడం పార్టీ చూడం అని ఎలక్షన్ కు ముందు మాట్లాడిన జగన్రెడ్డి ఈరోజు వాటిని తుంగలో తొక్కారని సామాన్య ప్రజలకు సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుందని మండిపడ్డారు, జగనన్న ఇల్లు పేరుతో రాష్ట్రంలో కోట్ల రూపాయల స్కాం జరిగిందని ఆరోపించారు, ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాసిం సైదా, ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, జిల్లా కార్యదర్శులు బడిదల శ్రీనివాసరావు, కటకం అంకారావు, అంబటి మల్లి, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు దూదేకుల సలీం, వేల్పుల చైతన్య, పిడుగురాళ్ల మండల ఉపాధ్యక్షులు బయ్యవరపు రమేష్, పెడకొలిమి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గుర్రం కోటేశ్వరరావు, ఆవుల రమేష్, కార్యదర్శులు బేతంచర్ల ప్రసాద్, మట్టం పరమేష్, దీకొండ కిరణ్, రామాయణం రాము, జానపాడు, గ్రామ అధ్యక్షుడు పసుపులేటి నరసింహారావు, అంబటి సాయి, బొజ్జ ఆదినారాయణ, కోట మధు, శ్రీనివాసరావు, కామిశెట్టి అశోక్, పరమేష్, నూతి శేషు, కాకర్ల శ్రీను, నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.





# కనీస అవసరమైన గూడు కల్పించడంలో నిర్లక్ష్యం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం: బొటుకు రమేష్ బాబు




శతఘ్ని న్యూస్: దర్శి, జనసేన పార్టీ దర్శి నియోజకవర్గంలో గత మూడు రోజులుగా జరుగుచున్న జగనన్న కాలనీల పరిశీలనా కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా సోమవారం దర్శి నియోజకవర్గంలోని దర్శి నగర పంచాయితీకి మరియు దర్శి మండలంలోని ఇతర గ్రామాలలో ప్రభుత్వం కేటాయించిన జగనన్న కాలనీలను జనసేన పార్టీ నగర పంచాయత్ అధ్యక్షులు చాతిరాశి కొండయ్య మరియు దర్శి మండల నాయకులు పుప్పాల పాపారావుల ఆధ్వర్యంలో జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుపులేటి చిరంజీవి మరియు పుప్పాల రుద్రా పర్యవేక్షణలో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ ఇంచార్జి బొటుకు రమేష్ బాబు మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ జగనన్న కాలనీలను ఇప్పటికీ పూర్తిచేయకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియచేస్తుందన్నారు. ఇల్లు లేని పేదలకు ఇళ్లు కట్టిస్తామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటినా వారికి సొంత ఇల్లు కట్టించి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. కేవలం అధికారంలోకి రావడానికి ప్రజలను మభ్యపెట్టినట్లుగా ఉందన్నారు. ఎటువంటి సదుపాయాలు లేకుండా, అద్భుత కాలనీలు నిర్మిస్తామని ఉత్తర ప్రగల్భాలు పలికినట్లుగా ఉందన్నారు. కనీస అవసరమైన గూడును కల్పించడంలో నిర్లక్ష్యం వహించడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యమన్నారు. రాజ్యాంగ మౌలిక ఆదేశ సూత్రాలను పాటించి అర్హులైన అందరికీ నివాస యోగ్యమైన ఇళ్లను యుద్ధ ప్రాతిపదికమీద కట్టించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో అన్ని జగనన్న కాలనీలలో లబ్ధిదారులు ఆశించిన పురోగతి జరగని పక్షంలో, జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలబడి న్యాయ పోరాటం చేస్తుందని రమేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల కమిటీ అధ్యక్షులు తోట రామారావు, కురిచేడు మండల కమిటీ అధ్యక్షులు మాదా వెంకట శేషయ్య, దర్శి మండల కమిటీ ప్రధానకార్యదర్సులు ఉప్పు ఆంజనేయులు, మారాబత్తుని వెంకటయ్య, వీరమహిళా నాయకురాలు శ్రీమతి గుండ్ల భారతి, నాయకులు షేక్ వెంకటేష్, కత్తి నాగయ్య, యాదాల వెంకటేష్, రాగుల కొండలు, బెల్లం రమేష్, బెల్లం నంద, డొంతుల బాలకోటయ్య మారెళ్ల సింగరయ్య, పాలేపోగు వసంత్, మంచా కిషోర్, పుప్పాల శ్రీకాంత్, తప్పెట్ల వెంకట్, అబ్బు వంశీ పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




మంగళవారం, 15 నవంబర్ 2022

## సిజి రాజశేఖర్ ఆద్వర్యంలో జగనన్న ఇళ్ళు పేదల కన్నీళ్లు

**జగనన్న కాలనీలతో సాకారం కాని పేదల సొంతింటి కల**

**పేదలకు న్యాయం జరిగేందుకే జనసేన పార్టీ ఆధ్వర్యంలో సామాజిక పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టిన జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గ నాయకుడు సిజి రాజశేఖర్**



శతఘ్ని న్యూస్: పత్తికొండ: జనసేన పార్టీ ఆధ్వర్యంలో 12,13,14 తేదీలలో నిర్వహించు జగనన్న ఇల్లు–పేదలందరికీ కన్నీళ్లు #jagannaMosham అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు సోమవారం వెల్దుర్తి మండలంలో పర్యటించడం జరిగింది. తదనంతరం జనసేన పార్టీ నాయకుడు సిజి రాజశేఖర్ మాట్లాడుతూ.. వెల్దుర్తి గ్రామానికి సంబంధించిన వారికి, వెల్దుర్తి నుంచి బ్రహ్మగుండం దగ్గరగా అంటే సుమారు మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో 350 దాక పట్టాలిచ్చారు, కానీ ఇక్కడ ఇల్లు నిర్మించుకోవడానికి, ఎలాంటి ప్రయోజనం లేని చోట స్థలాలు ఇవ్వడం వల్ల, ఇంతవరకు అక్కడ పునాది కూడా వేయలేకపోతున్నారు, ఇల్లు ఎవరైనా గాని నిర్మించుకుంటే, తరతరాలకు నిలిచిపోయే విధంగా ఇల్లు నిర్మించుకుంటారు, కానీ ఇక్కడ ఆ ప్లేస్ ని చూసిన తర్వాత మాకు ఆశ్చర్యం కలిగించింది, నమ్మలేని విషయాలు చూశాం, కొండలు, గుట్టలు, పెద్ద పెద్ద బండ రాళ్లు, ఇల్లు స్థలాలు కేటాయించడం వల్ల ఇక్కడ ఎవరూ కూడా ఇల్లు నిర్మించుకోలేదని, మాకు తెలియజేశారు, ఇక్కడ ఇల్లు నిర్మించుకున్న తర్వాత బాత్రూంలకు వాటర్ సంపులు నిర్మించుకోవడానికి కూడా, రెండు ఇంచులు కూడా గుంతలు తీయలేని పరిస్థితి ఇప్పుడు చూశాం , ఇక్కడ ఇల్లు నిర్మించుకోవడానికి, ఈ స్థలం సౌకర్యమైన స్థలం కాదని, ఈ స్థలం బదులుగా వేరేచోట ఎక్కడైనా సౌకర్యవంతమైన స్థలం తీసుకొని వెల్దుర్తి గ్రామ ప్రజలకు మంచి సౌకర్యంతో కూడిన ఇల్లు నిర్మించాలని, జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గం నుంచి డిమాండ్ చేశారు. జగనన్న కాలనీకి వెళ్లే రోడ్లో పెద్ద పెద్ద కంపు చెట్లు మలిచాయి, జగనన్న వెల్దుర్తి ప్రజలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించే ప్రసక్తి ఇక్కడ లేదని ఈ ఐదు సంవత్సరాలు కాలక్షేపం చేసి అదిగో ఇదిగో అంటూ ప్రజలు మోసం చేసి పబ్బం పాపం గడపాలనుకుంటున్నారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు, నాయకల్ బాబ్జి, శివరాజు, కటార్ కొండ భాస్కర్, నాగేశ్వరరావు, చిరంజీవి, మధుసూదన్, మాలిక్ భాష, జీవన్ కుమార్, రాముడు, ఆంజనేయులు, మరియు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గృహనిర్మాణ పురోగతి అధికారిక లెక్కలను వివరించాలని జనసేన వినతి

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ శ్రీకాళహస్తి నియోజకవర్గ డి.ఈ శేషగిరిని కలిసి వినతి ఇచ్చిన నియోజకవర్గ జనసేన ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా. జనసేనాని పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు చేపట్టిన జగనన్న ఇళ్ళు, పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమం నియోజకవర్గంలో నిర్వహించి జగనన్న కాలనీలు, టిడ్కో గృహాల నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో సోషల్ ఆడిట్ చేసిన అంశాలను డి.ఈకి వివరించి, అక్కడ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని, కాంట్రాక్టర్లు చేస్తున్న అవినీతి, పేద ప్రజలు ఇళ్ళ నిర్మాణానికి పడుతున్న ఇబ్బందులు, నిర్మాణ క్వాలిటీ గురించిన విషయాలు వివరించడం జరిగింది. నియోజవర్గంలోని 4 మండలాల్లోని గృహనిర్మాణ పురోగతి అధికారిక లెక్కలను వివరించాలని కోరడం జరిగింది. నియోజకవర్గం మొత్తానికి దాదాపు 12,000 ఇళ్లు నిర్మాణం కొరకు మంజూరు చేస్తే 150 వరకు మాత్రమే ఇళ్లు నిర్మాణం 4 మండలాలలో మరియు శ్రీకాళహస్తి మునిసిపాలిటీలో పూర్తి అయినట్లు, ఊరందూరు సమీపంలోని జగనన్న కాలనీలో 4,500 ఇళ్లకు 8 ఇళ్లు, రాజీవ్ నగర్ నవరత్నాల గుడి వద్ద ఉన్న కాలనీలో కేవలం 4 ఇళ్లు మాత్రమే పూర్తి అయినట్లు డి.ఈ తెలిపారు. ముఖ్య మంత్రి జూన్ కళ్ళ మొదట విడత పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించడం జరిగింది. తప్పకుండా దృష్టికి తీసుకుని వచ్చిన అన్ని అంశాలను పరిశీలించి క్షేత్ర స్థాయిలో జరిగే అవకతవకలకు సరిదిద్దుతామని తెలిపారు. వీలైనంత త్వరలో ప్రత్యేక అధికారులను ప్రతి కాలనీ దగ్గర నియమించి, పర్యవేక్షించి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని డి.ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, నాయకులు రవి కుమార్ రెడ్డి, మణికంఠ, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.





## ముక్కొల్లు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను జగనన్న కాలనీగా చిత్రీకరణ




**గూడూరు మండలం ముక్కోలు గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ కాలనీనే పేరు మార్చి జగనన్న కాలనీగా చూపించారు**

**జగనన్న కాలనీగా పేరు మార్చబడినా రహదారి సౌకర్యం లేదు. ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదు**

**అన్ని కాలనీల మాదిరే కేవలం మూడు ఇల్లు మాత్రమే పునాదుల వరకు నిర్మించారు. పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. పదివేల కోట్ల నుండి 15 వేల కోట్ల వరకు అవకతవకలు జరిగాయి**

**స్థానిక ఎమ్మెల్యే, స్థానిక నాయకులు కలిసి భూమి కొనుగోళ్లలో అనేక అక్రమాలకు పాల్పడ్డారు. తక్కువ దొరికే భూమి కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు కొన్నట్లు చూపించి ఒక్కొక్క ఎకరానికి లక్షల రూపాయలను కొల్లగొట్టారు**

శతఘ్ని న్యూస్: పెడన నియొజకవర్గం: జగనన్న కాలనీలో జరిగిన అవకతవకలను అవినీతిని ప్రపంచానికి తెలియజేయాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జగనన్న ఇల్లు – పేదలందరికీ కన్నీళ్లు పేరుతో సోషల్ ఆడిట్ జనసేన పార్టీ నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా పెడన జనసేన పార్టీ నాయకులు సోమవారం ముక్కొల్లు గ్రామంలోని గతంలో ఇందిరమ్మ కాలనీ, ఇప్పటి జగనన్న కాలనీ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎస్ వి బాబు, బత్తిని హరిరామ్, పండమనేని శ్రీనివాసరావు, కనపర్తి వెంకన్న, సమ్మెట గణపతి, సమ్మెట చిన్ని, సమ్మెట చంద్రశేఖర్, కోలపల్లి చంద్రశేఖర్, సమ్మెట బిక్షం, కొండిశెట్టి అయ్యప్ప, ఆత్మూరి అయ్యప్ప, సమ్మెట మణికంఠ, సమ్మెట అరవింద్, కోలపల్లి నాగరాజు, సమ్మెట రాజా, బత్తు భాను, సమ్మెట శివ, నాగరాజు, బడే శివ, శీరం సంతోష్, ముద్దినేటి రామకృష్ణ, దాసరి రవీంద్ర, భీమవరపు పరమేశ్వరరావు, దాసరి నాని, పినిశెట్టి రాజు, మరియు పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.


## రాయచోటి పట్టణ జగనన్న కాలనీలో 3వ రోజు సోషల్ ఆడిట్ పర్యటన



శతఘ్ని న్యూస్: రాయచోటి, జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణ జగనన్న కాలనీలో 3వ రోజు సోషల్ ఆడిట్ పర్యటనలో భాగంగా రాయచోటి అసంబ్లీ ఇంఛార్జ్ షేక్ హసన్ బాషా ఆధ్వర్యంలో సందర్శించారు ఆయన మాట్లాడుతూ పేరుకు మాత్రమే జగనన్న కాలనీ అక్కడ చూస్తే ఎటువంటి మౌళిక సదుపాయాలు లేవు రోడ్లు విద్యుత్, నీరు, ఇంటర్నెట్, బస్సు, సౌకర్యాలు లేవని ధ్వజమెత్తారు. కాలనీ పేరు అడ్డపెట్టుకుని ఇసుకను డంపింగ్ చేసుకుని సాధారణ ప్రజలకు అధిక రేట్లకు అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర వైసీపీ ప్రభుత్వ పెద్దలు మాటల్లో గొప్పలు, చేతలు మాత్రం శూన్యం జగనన్న కాలనీ పేరు ముందర పెట్టుకుని ఆర్భులు, రంగులు, ప్రకటనల ఉన్న ధ్యాస కాలనీ వాసులకు మౌళిక వసతులు కల్పించడంలో లేదు అదేవిధంగా నిజమైన లబ్ధిదారులకు అక్కడ ఎటువంటి న్యాయం జరగడం లేదు. వేలాది ఎకరాల వేల కోట్ల విలువైన భూములను దిగమింగి కొండలకు గుట్టలల్లో సాధారణ ప్రజలకు ఇళ్ళ స్థలాలను కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జనసేన జిల్లా దూదేకుల సంగం అధ్యక్షుడు జి.మస్తాన్ మాట్లాడుతూ జగన్ కి బెంగుళూరులో 29 ఎకరాల్లో 3 లక్షల పదివేల చదరపు అడుగులలో ఒక రాజ భవనాన్ని, హైదరాబాద్ లో నవాబులకు దీటుగా మహల్ ను, పులివెందులలో ప్యాలెస్, ఇడుపులపాయలో ఎస్టేట్, అమరావతిలో ఇంద్ర భవనం, నిర్మించుకున్నారు. కానీ రాష్ట్ర ప్రజలకు ఒకటిన్నర సెంట్ భూమిలో ఒక లక్ష ఎనభైవేల డబ్బుతో ఇంటిని నిర్మాణం చేసుకోవాలన్నారు. ఇన్ని భవనాలు నిర్మించుకున్న జగనన్నకు ఈ డబ్బుతో ఇంటి నిర్మాణం సాధ్యమేనా ఈ మాత్రం తెలియదా ముఖ్యమంత్రికి అని ప్రశ్నించారు. ఇవన్నీ గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికల్లో దాన వీర సూర కర్ణుడు లాంటిపవన్ కళ్యాణ్ ని ఎన్నుకోవాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ రియాజ్,జయరామ్, జనసైనికులు, ముసిర్, అహ్మద్, ఖాసిమ్, సల్మాన్, హాబీబ్, లక్షమమ్మ, రాజమ్మ, శివ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022









# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 15 నవంబర్ 2022

